# అర్హులందరికీ సంక్షేమ పథకాల అమలు : ఎమ్మెల్యే వీరేశం




చిట్యాల రూరల్, ప్రభాతవార్త: నకిరేకల్ నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతుందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు.చిట్యాల మండలం వెంబావి గ్రామంలో గురువారం ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అధికారుల వద్దకు వచ్చి దరఖాస్తుచేసుకున్న అర్హులైన వారందరికీ ఆరు గ్యారెంటీ స్కీంలలో లబ్దిదారులుగా ఎంపికవుతారన్నారు.

2లో...


# నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శుక్రవారం 29, డిసెంబర్ 2023 16 పేజీలు


# పట్టాలెక్కిన ప్రజాపాలన

- పేదలకు వరం... సంక్షేమ పథకాలు
- తొలిరోజు 8809 ధరఖాస్తుల స్వీకరణ
- కేంద్రాలలో హెల్ప్‌డెస్క్‌ల ఏర్పాటు
- ప్రభుత్వ సందేశం చదివి వినిపించిన అధికారులు
- గ్రామసభల్లో పాల్గొన్న కలెక్టర్, అధికారులు
- కేంద్రాల్లో మౌళిక వసతుల కల్పన





ప్రభాతవార్త, సూర్యాపేట : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రజాపాలన కార్యక్రమం గురువారం జిల్లాలో ప్రారంభమైంది. 23 మండలాల్లో, ఐదు మున్సిపాలిటీలలో నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం గ్రామసభలు నిర్వహించారు. మున్సిపాలిటీల్లో, వార్డుల్లో సభలు నిర్వహించి ప్రజల నుండి ధరఖాస్తులు స్వీకరించారు. ప్రకటించిన సమయానికి ముందే అధికారులు గ్రామసభల వద్దకు చేరుకున్నారు. జిల్లాలో 58 టీమ్‌లను నియమించి 3425 కేంద్రాలను ఏర్పాటు చేసి ధరఖాస్తులను స్వీకరించారు. కేంద్రాలలో హెల్ప్‌డెస్క్‌లను ఏర్పాటు చేశారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మౌళిక సదుపాయాలు కల్పించారు.

2లో...




# పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం:

ఎమ్మెల్యే బిఎల్ఆర్

## అభయ హస్తం దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం

మిర్యాలగూడ,డిసెంబర్ 28 ప్రభాతవార్త పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) అన్నారు. గురువారం కాంగ్రెస్ ప్రజా పాలన అభయహస్తం ఆరు గ్యారంటీలకు కార్యక్రమం పట్టణంలోని 1వ వార్డు చైతన్యనగర్‌లో లాంచనంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ ప్రారంభించారు.

2వ పేజీలో...



# కమ్మేస్తున్న పొగ మంచు

- పెరిగిన చలి తీవ్రత
- వణుకుతున్న వృద్దులు, చిన్నారులు
- వాతావరణ మార్పులతో అనారోగ్యం పాలు
- ఉదయం, రాత్రి రోడ్డుపై కనిపించని జనాలు
- చలి, పొగమంచు తాకకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

నల్లగొండ, ప్రభాతవార్త : చలితీవ్రత,పొగమంచు ఎక్కువగా ఉండడంతో చిన్నారులు,వృద్దులు మంచానికే పరిమితం కాగా ఉదయం,రాత్రి వేళల్లో రోడ్డుపై జనాలు కనిపించక రోడ్లు వెలవెలబోతున్నాయి.గతంలో కంటే ఈ సంవత్సరం గత 20 రోజుల నుంచి చలి తీవ్రత ఎక్కువగా ఉండడంతో పాటు పొగమంచు కురువడంతో ఉదయం వేళలో మబ్బుగా ఉంటూ రోడ్లు కనిపించకుండా ఉండడంతో వాహనదారులు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.అంతే కాకుండా గతంలో ఏ సంవత్సరం కూడా ఇంత చలిగాని పొగమంచు కానీ ఎప్పుడు చూడలేదని పలువురు పేర్కొంటున్నారు.ఉదయం,రాత్రి తీవ్రంగా చలి ఉండడంతో వృద్దులు,చిన్నారులు తీవ్రంగా వణుకుతూ మంచాలకే పరిమితమవుతున్నారు. ఉదయం వేళలో చిన్నారులు పాఠశాలలకు వెళ్లదామంటే తీవ్రంగా చలి ఉండడంతో తల్లిదండ్రులు పిల్లలను పాఠశాలలకు పంపించలేకపోతున్నారు.

2 లో..

# పట్టాలెక్కిన ప్రజాపాలన

మొదటి పేజీ తరువాయి

కోదాడ, హుజూర్‌నగర్, సూర్యాపేట, తుంగతుర్తి నియోజకవర్గాలలో నిర్వహించిన గ్రామసభల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు, టీమ్ సభ్యులు పాల్గొని ప్రజల నుండి ధరఖాస్తులు స్వీకరించారు. సందేహాలను నివృతి చేశారు. మహాలక్ష్మి, రైతు భరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇళ్లు, చేయూత పథకాలకు సంబంధించి ధరఖాసు_లు తీసుకున్నారు. సూర్యాపేటలోని 17వ వార్డు చింతలచెరువు ఎస్సీ కమ్యూనిటీ హాల్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన ధరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ పాల్గొన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ, ఎఎస్‌పి నాగేశ్వరరావులు కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. ప్రతిజ్ఞ చేయించడంతో పాటు ప్రభుత్వ సందేశాన్ని చదివి వినిపించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంకట్రావ్ మాట్లాడుతూ ఐదు పథకాలకు ధరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు, ప్రజాపాలనను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పేదలకు వరం సంక్షేమ పథకాలు అన్నారు. ప్రజలు కుటుంబ వివరాలు ఒకే ధరఖాస్తులో నమోదు చేసి అందజేయాలని, అనివార్య కారణాలతో అందజేయకపోతే మున్సిపల్, గ్రామపంచాయితీ కార్యాలయాల్లో అందజేసి రశీదులు తీసుకోవాలన్నారు. మహాలక్ష్మి పథకం కింద అర్హులైన మహిళలకు నెలకు రూ. 2500 ఆర్థిక సహాయం, రూ. 500లకు గ్యాస్ అందజేయనున్నట్లు పేర్కొన్నారు. రైతు భరోసా పథకం కింద కౌలు రైతులకు ఎకరానికి రూ. 15 వేలు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. గృహజ్యోతి పథకం కింద ప్రతి నెలా కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందజేయనున్నారు. అదే విధంగా తుంగతుర్తి నియోజకవర్గంలోని బండ్లపల్లి గ్రామంలో ఎమ్మెల్యే మందుల సామేల్ ప్రజా పాలన కార్యక్రమంలో పాల్గొని ప్రారంభించారు. ధరఖాస్తులను స్వీకరించి రశీదులు అందజేశారు. అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ ఉద్దేశ్యమని సామ్యూల్ అన్నారు. అధికారులు తమ విధులను సమర్ధవంతంగా నిర్వహించాలన్నారు. బండ్లపల్లి పోరాటాల గడ్డ అని, తెలంగాణ రాష్ట్ర సాధనకు ఎంతో మంది త్యాగాలు చేశారని గుర్తు చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి, మంత్రుల సహకారంతో నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తానన్నారు. కాగా హుజూర్‌నగర్, కోదాడ నియోజకవర్గాల్లో అధికారులు, టీమ్ సభ్యులు, ప్రజాప్రతినిధులు గ్రామసభల్లో పాల్గొని ధరఖాస్తులను స్వీకరించారు. ప్రజల నుండి గ్రామసభలకు మంచి స్పందన లభించింది. జిల్లాలో తొలి రోజు గ్రామసభల్లో 8809 ధరఖాస్తులను సీ ్వకరించారు. 89 గ్రామపంచాయితీలలో 6134, 21 మున్సిపాలిటీ వార్డులలో 2675 ధరఖాస్తులు మొత్తంగా 8809 ధరఖాస్తులు స్వీకరించారు. కౌంటర్‌ల వద్ద ధరఖాస్తులను పారదర్శకతతో స్వీకరించి రశీదులను అందించారు. అభయహస్తం ధరఖాస్తులు పూరించడంలో హెల్ప్‌డెస్క్ సిబ్బంది సహకారం తీసుకున్నారు. నియోజకవర్గాల్లో నోడల్ అధికారుల ప్రత్యేక అధికారుల నిరంతరం పర్యవేక్షించారు. తొలిరోజు ధరఖాస్తుల స్వీకరణ ప్రశాంతంగా ముగిసింది.

# కమ్మేస్తున్న పొగ మంచు

మొదటి పేజీ తరువాయి

వృద్దులు మాత్రం సాయంత్రం 6 గంటలకే మంచాలకు పరిమితమై ఉదయం సూర్యోదయం తర్వాత 8 గంటల వరకు మంచాలకే పరిమితం అవుతున్నారు.వ్యవసాయానికి ఉద్యోగాలకు వెళ్లే అనేకమంది ఉన్ని దుస్తులు వేసుకొని ఉద్యోగాలను వ్యవసాయ పనులకు వెళ్తున్నారు.అంతే కాకుండా ఈ చలిపొగ మంచుతో వాతావరణంలో మార్పులు రావడంతో అనేకమందికి జలుబు జ్వరాలు రావడంతో ఆసుపత్రులతో చికిత్సలు చేయించుకుంటున్నారు.చలికాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు .. గోరువెచ్చని నీటితో ముఖం కడుక్కోవడం,స్నానం చేయడం అవసరం.ఈ సీజన్లో అమ్ముతున్నారని ఏవేవో క్రీములు ముఖంపై,శరీరంపై రాసుకుంటే మొదటికే ప్రమాదం వస్తుంది.చర్మతత్వాన్ని బట్టి క్రీమ్‌ను ఎంచుకోవాలి.సాధ్యమైనంత వరకు చలిలో చర్మాన్ని ఎక్స్‌పోజ్ కాకుండా చూసుకోవాలి.దుమ్ము,ధూళికి దూరంగా ఉండాలి.పౌడర్ల జోలికి వెల్లకుండా ఉండడం మేలు.చలికాలం పొడవునా వాతావరణం చల్లగా ఉంటుంది కాబట్టి వేసవిలోనూ నీరు పదే పదే తాగాలనిపించదు.దీంతో చర్మం మరింతగా పొడిబారి పోవడము తప్పదు.ఇలాంటి పరిస్థితుల్లో నీరు తాగుతుండాలి.దీనికి అదనంగా వ్యాయామం ఉండాలి.రోజుకు కనీసం అరగంట వ్యాయామం చేస్తే రక్తప్రసరణ ప్రక్రియ చక్కగా సాగుతుంది.కండరాలు ఉత్తేజితం అవుతాయి.గులాభీనీరు,తేనె సమానంగా తీసుకొని బాగా కలిపి ముఖం,మెడకు రాసుకోవాలి.పది నిమిషాల తరువాత గోరువెచ్చని నీటితో కడిగేయాలి.తేనె చర్మానికి తేమనందిస్తుంది.పొడి చర్మతత్వం ఉన్నవారు ఈ చిట్కాను రోజు ప్రయత్నిస్తే చర్మం తాజాగా ఆరోగ్యంగా కనిపిస్తుంది.పెదవులు పొడిబారి,పగిలినట్లు అవుతుంటే.తేనెలో కాస్త గ్లిజరిన్ కలిపి రాసుకోవాలి.ఇలా రోజులో రెండు మూడుసార్లు చేస్తుంటే పగుళ్ల సమస్య తగ్గి,పెదవులు తాజాగా కనిపిస్తాయి.చర్మం పొడిబారినప్పుడు పాదాలు కూడా పగలడం కొందరిలో కనిపిస్తుంది.ఇలాంటి వారు టేబుల్ స్పూను ఆలివ్ నూనెకు,అరచెంచా నిమ్మరసాన్ని కలిపి రాత్రిళ్లు పాదాలకు రాసుకొని,సాక్సులు వేసుకోవాలి.ఇలా రోజూ చేస్తుంటే ఆ సమస్యలు తగ్గుతాయి.స్నానానికి ముందు కొబ్బరి లేదా ఆలివ్ నూనెను ఒంటికి పట్టించి గోరువెచ్చని నీటితో స్నానం చేస్తే చర్మం పొడిబారదు.చెంచా సెనగపిండికి చిటికెడు పసుపు,అరచెంచా పాలు లేదా పెరుగు కలిపి ముఖం,మెడకు రాసుకొని,బాగా మర్ధన చేయాలి.ఆ తరువాత స్నానంచేస్తే ముఖానికి తేమ అందుతుంది.సాధారణంగా చలికాలం సూర్యకాంతి ప్రభావం తక్కువగా ఉంటుంది.అందుకే ఈ కాలంలోనే చర్మం దెబ్బతినే అవకాశాలు ఎక్కువ.అందుకని సూర్యరశ్మి నుంచి చర్మాన్ని రక్షించే క్రీమ్‌లను వినియోగిస్తే మేలు.అలాగే,స్నానం చేయడానికి 10 నిమిషాలు ముందు కొబ్బరినూనెను శరీరమంతా రాసుకుంటే చాలా మంచిది.చలి కదా అని మరీ వేడినీళ్లతో స్నానం చేయకూడదు.చర్మంపై ఉండే నూనెలను వేడి మరింతగా ఆవిరి చేస్తుంది.స్నానానికి గోరువెచ్చని నీటిని వాడితే చాలా మంచిది.చర్మాన్ని పొడిబార్చే క్లెన్సర్లు,స్క్రబ్‌లు ఈ కాలం ఉపయోగించకూడదు.చలికాలం ఎండ ఒంటికి అంత మంచిది కాదు.బయటికి వచ్చేటప్పుడు సన్‌స్క్రీన్‌లోషన్ తప్పక రాసుకోవాలి.నీళ్లు ఎక్కువగా తాగాలి.పచ్చికూరలు పళ్లు అధికంగా తినాలి.ఒమెగా 3 ఫ్యాటీ ఆమ్లాలు చర్మారోగ్యాన్ని సంరక్షిస్తాయి.అవి పుష్కలంగా లభ్యమయ్యే పాలు,చేపలు,వాల్‌నట్స్,సోయా,అవిసె గింజలు ఆహారంలో భాగం చేసుకోవాలి.పెరుగులో నాలుగైదు చుక్కల నిమ్మరసం వేసి ముఖానికి రాయాలి.ఈ మిశ్రమం మంచి బ్లీచింగ్ ఏజెంట్‌లా పనిచేస్తుంది.శెనగపిండి,పాలు కలిపి పేస్టులా చేసి రాయండి.పావుగంట తర్వాత కడిగేస్తే చర్మం సరికొత్త కాంతులీనుతుంది.రెండు నిమ్మచెక్కలను తీసుకొని ముఖంపైనా మెడపైనా రుద్ది ఇరవై నిమిషాల తర్వాత కడిగేస్తే చర్మం తేటగా ఉంటుంది.మార్కెట్‌లో రకరకాల సబ్బులు క్రీములు దొరుకుతాయి.కానీ వాటికన్నా చర్మాన్ని,శుభ్రపరిచే సహజగుణాలు కలిగిన పసుపు,శనగపిండి,తేనె వంటివి వాడడం వల్ల మరిన్ని లాభాలు ఉన్నాయంటున్నారు వీన్ నడిమింటి సౌందర్య నిపుణులు.అరకప్పు పాలల్లో అరకప్పు శనగపిండి,చెంచాడు పసుపు కలపండి.తయారైన మిశ్రమాన్ని ముఖానికి మెడకు పట్టించండి.ఐదు నిమిషాల తర్వాత చల్లటి నీళ్లతో కడిగేయండి,జిడ్డు చర్మం గలవారికి ఈ ప్యాక్ బాగా పనిచేస్తుంది.ఒక కప్పు పెరుగులో టేబుల్ స్పూన్ తేనె కలపండి.బాగా కలిపిన మిశ్రమాన్ని ముఖానికి రాసి ఐదు నిమిషాల తర్వాత చల్లటి నీళ్లతో కడిగెయ్యండి.పొడిచర్మం గలవారికి ఈ చిట్కా బాగా పనిచేస్తుంది.అరకప్పు గోరువెచ్చటి నీళ్లలో ఒక టేబుల్ స్పూన్ తేనె వేయండి.మందుల షాపులో దొరికే ఎ,ఇ విటమిన్ టాబ్లెట్లను ఒక్కొక్కటి తీసుకొని వాటి పొడిని తేనె,నీళ్ల మిశ్రమంలోవేసి బాగా కలపండి.తరచుగా ఈ చిట్కాను
పాటిస్తే ముఖంపై ఉండే మచ్చలు క్రమంగా తొలగిపోతాయి.

# అర్హులందరికీ సంక్షేమ పథకాల అమలు

మొదటి పేజీ తరువాయి

గత ప్రభుత్వం పేదల సంక్షేమంను విస్మరించిందనీ, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేయలేదని, దళిత బంధు,బిసిరుణాల దరఖాస్తులు తీసుకొని లబ్దిదారులకు అందజేయాలన్నారు. పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్రములో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని చెప్పారు. చిట్యాల మండలానికి సాగునీటినందించే ధర్మారెడ్డిపల్లి, పిల్లాయిపల్లి కాల్వలతో పాటు బ్రాహ్మణవెల్లెంల ఉదయ సముద్రంతో పాటు పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టుల నిర్మాణాలను త్వరలోనే పూర్తి చేయిస్తామని పేర్కొన్నారు. గత వారం రోజు క్రీతం ఈ సాగునీటి ప్రాజెక్టులపై నిర్మాణాలపై ఆరుగురు రాష్ట్ర మంత్రులతో కలిసి సమీక్షను నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సమీక్ష సమావేశంలో నత్తనడక కాల్వ నిర్మాణ విస్తరణ పనులను




చేస్తున్న సాగునీటి కాంట్రాక్టరును తొలగించేందుకు నిర్ణయం తీసుకున్నట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి, మండల ప్రత్యేకాధికారి ఖాజానాజీం అలీ, తహశీల్దార్ జి.దశరథ, ఎంపిడివో బి.లాజర్, ఎంపివో పద్మ, జెడ్పిటిసి సభ్యురాలు సుంకరి ధనమ్మ, యాదగిరి గౌడ్, తాళ్ళ వెల్లంల, ఎంపిటిసి సభ్యుడు వడ్డెపల్లి లక్ష్మయ్య, వెంబావి, తాళ్లవెల్లంల సర్పంచులు అద్దెల నర్సిరెడ్డి, జనగాం రవీందర్‌గౌడ్, నాయకులు కాటం వెంకటేష్, గుడిపాటి లక్ష్మినరసింహ, అద్దెల లింగారెడ్డి, ఆవుల యాదయ్య పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం: ఎమ్మెల్యే బిఎల్ఆర్

మొదటి పేజీ తరువాయి

అనంతరం వార్డు సభల్లో బిఎల్ఆర్ మాట్లాడుతూ పేద ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించేందుకు ప్రభుత్వం ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. 6 జనవరి వరకు నిర్వహించే కార్యక్రమంలో అరు గ్యారెంటిల దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందన్నారు. పార్టీలకతీతంగా ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. నల్లగొండ జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజాపాలన కార్యక్రమం జిల్లా అంతటా విజయవంతం చేసేందుకు పకడ్బందీగా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలు అభయహస్తం 6 గ్యారంటీల కోసం దరఖాస్తులను అందజేసే ప్రజాపాలన కార్యక్రమాన్ని వినియోగించుకోవాలన్నారు. అనంతరం దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అర్డీఓ బి.చెన్నయ్య, కమిషనర్ పూర్ణచందర్‌రావు, కౌన్సిలర్లు జయలక్ష్మిజలందర్‌రెడ్డి, ముదిరెడ్డి నర్సిరెడ్డి, రవినాయక్, రుణాల్‌రెడ్డి, చల్లా నాగమ్మవెంకన్నయాదవ్, ఎంఇఓ బాలాజీనాయక్, మండల స్పెషల్ అఫీసర్లు,వివిధశాఖల అధికారులు, సిబ్బందితో పాటు డిసిసి అధ్యక్షులు శంకర్‌నాయక్, కాంగ్రెస్ నాయకులు నూకల వేణుగోపాల్‌రెడ్డి, మేకల శ్రీనివాస్, సారెడ్డి శంకర్‌రెడ్డి, గుండు నరేందర్‌గౌడ్, బంటు లక్ష్మినారాయణ, అంబటి కృష్ణ, అవుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల కోసం పని చేసిన కాంగ్రెస్

### ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్


**దేవరకొండ,28డిసెంబర్,ప్రభాతవార్త:** పేదలకోసం పని చేసిన పార్టీ



కాంగ్రెస్ అని ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ 139వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గురువారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకోసం పుట్టిన కాంగ్రెస్ పార్టీకి ప్రాణాలు త్యాగం చేసిన చరిత్ర ఉందన్నారు. దేశంలో ఎలాంటి రాజకీయ పార్టీలు లేని పరిస్థితుల్లో నెహ్రూ స్వాతంత్ర్యం కోసం పోరాటం చేశారని కొనియాడారు. ఇందిరాగాంధీ హయాంలో ప్రభుత్వ భూములను పేదలకు పంచి పట్టాలు అందజేశారన్నారు. అదేవిదంగా రైతులకు రుణాలు అందించి ఆదుకున్నట్లు తెలిపారు. పేదలకోసం పాటుపడింది కేవలం కాంగ్రెస్ పార్టీనే అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# బండ్లపల్లి నుండి ప్రజా పాలనకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే మందుల సామేలు

**తుంగతుర్తి, డిసెంబర్ 28 ప్రభాతవార్త:** సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం తిరుమలగిరి మండలం బండ్లపల్లి గ్రామంలో ప్రజా పాలన కార్యక్రమాన్ని గురువారం స్థానిక ఎమ్మెల్యే మందుల సామేలు, జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావుతో కలిసి ప్రారంభించారు. ఆభయహస్తం ఆరు గ్యారంటీ పథకాల అమలు కోసం ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించి వారికి రశీదులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పాలనను ప్రజలకు చేరవేసి, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూర్చడమే ప్రజా పాలన ఉద్ధేశ్యమని ఎమ్మెల్యే మందుల సామేలు స్పష్టం చేశారు. ముందుగా ప్రజా పాలనలో సిఎం ప్రతిజ్ఞ సందేశం పత్రంను గ్రామ సభ సమక్షంలో చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జీ అధికారి డిఆర్‌డిఓ కిరణ్‌కుమార్, అడిషనల్ ఎస్పీ నాగేశ్వర్‌రావు, ఎంపిపి స్నేహలత, సర్పంచ్ సోమలక్ష్మి, ఎంపిటిసి జుమ్మీలాల్, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



# నల్లగొండలో ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం



నల్లగొండ అర్బన్, డిసెంబర్ 28,(ప్రభాతవార్త:
నల్లగొండలో పట్టణ పరిధిలోని పానగల్‌లో గురువారం కాంగ్రెస్ పార్టీ 138వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఫ్లైఓవర్ నుంచి పానగల్ వరకు భారీ ర్యాలీ నిర్వ హించారు. ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుమ్మల మోహన్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగరవేశారు. అనంతరం మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, ఎంపిపి మనిమద్దె సుమన్, పలువురు కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ శ్రేణుల సమక్షంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 138 ఏళ్ల కాంగ్రెస్ పార్టీకి ఎంతో ఘన చరిత్ర ఉందని అన్నారు. దేశస్వాతంత్ర కోసం పోరాడి స్వాతంత్ర్య తీసుకువచ్చిన కాంగ్రెస్ పార్టీకే దక్కు తుందన్నారు. అధికారం లేకపోయినా గత పది సంవత్సరాల నుంచి పార్టీ జెండా మోశారని అన్నారు. పార్టీకోసం కష్టపడి పనిచేసిన వారిని తప్పకుండా కాపాడుకుంటామని స్పష్టం చేశారు. పాతకొత్త అనే బేధం లేకుండా అందరూ కలిసి మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి నాయకత్వంలో పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బుర్రి రజితయాదయ్య, బొజ్జ శంకర్, గడిగ హిమబిందుశ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ రుద్రాక్ష వెంకన్న, భాస్కర్, కాంగ్రెస్‌పార్టీ పట్టణ అధ్యక్షులు జానీ యాదవ్, పట్టణ మహిళ అధ్యక్షురాలు నాంపల్లి భాగ్యసూరారెడ్డి సర స్వతి, ఎగ్గడి సుజాత, నాయకులు ఆలకుంట్ల నాగరాజు, ఇటికాల శ్రీనివాస్, ఇబ్రహీం, మందడి శ్రీనివాస్‌రెడ్డి, జూలకంటి సైది రెడ్డి, ఏంఏఖయ్యూం బాబా, గురిజ వెంకన్న, కంచి మధు సూదన్, గుండగోని సాయి, పల్‌రెడ్డి వెంకట్‌రెడ్డి, గాలి నాగరాజు, మామిడ ి కార్తీక్, పాదం అనిల్, పోతే జయకుమార్, చింతా యాదగిరి, దుబ్బ అశోక్ సుందర్, చింతపల్లి లింగ మయ్య, హర్ష, నారి, గుండెబోయిన యాదయ్య, గుండెబోయిన శ్రీను, జంపాల శంకర్, శ్రీకాంత్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

# దత్తాత్రేయ స్వామి విగ్రహా ప్రతిష్టలో పాల్గొన్న బుసిరెడ్డి పౌండేషన్ చైర్మన్



హాలియా, ప్రభాతవార్త. డిసెంబర్ 28:
అనుముల మండలం పంగవాని కుంటతండా గ్రామంలో నిర్వహించిన శ్రీశ్రీశ్రీ దత్తాత్రేయ స్వామి విగ్రహా ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో బుసిెంెడ్డి పౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి గురువారం పాల్గొ న్నారు. ఈసందర్భంగా అలయంలో అయన ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వ హించారు. అంతకు ముందు పాండురంగారెడ్డికి నిర్వాహాకులు కోలాటాల నడుమ స్వాగతం పలికి శాలువాలతో ఘనంగా సన్మానించారు. అదే విధంగా అనుముల మండలం శ్రీనాథపురం గ్రామంలో భక్తాంజనేయస్వామి వార్షి కోత్సవం సందర్భంగా బుసిరెడ్డి పౌండేషన్ అధ్వర్యంలో అన్నదాన కార్య క్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో తిరుమలగిరి వైస్ ఎంపీపీ యడవల్లి దిలీప్‌రెడ్డి, జనార్ధన్‌రెడ్డి, బుర్రి రాంరెడ్డి, నాగెండ్ల కృష్ణారెడ్డి, పల్‌రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, షేక్ ముస్తాఫా, గజ్జల శ్రీనివాస్ రెడ్డి, కాలం శేఖర్‌రెడ్డి, వీవీఎస్ ప్రసాద్, నెహ్రూ, కృష్ణారావు, శ్రీను నాయక్, ఖజయ్య, రంగానాయక్, రత్న, భానుచందర్‌రెడ్డి, కాలం నర్సింహారెడ్డి, రాంరెడ్డి, మందడి శేఖర్‌రెడ్డి, మధు సూదన్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, పద్మారెడ్డి, సురేందర్ రెడ్డి, కాలం వెంకట్‌రెడ్డి, మోతీలాల్, రాందాసు, బాలు, పల్‌రెడ్డి లక్ష్మారెడ్డి, అబ్దుల్ కరీం, శివానందరెడ్డి, నాగార్జునరెడ్డి, భాస్కర్‌రెడ్డి, లింగాస్వామి, కోటేష్, మట్టారెడ్డి, వెంకన్న, గడ్డం సజ్జన్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాలకు సమన్యాయం



హాలియా, ప్రభాతవార్త. డిసెంబర్ 28:
కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాలకు సమన్యాయం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాకునూరి నారాయణగౌడ్, అనుముల మండల అధ్యక్షులు కుందూరు వెంకట్‌రెడ్డి అన్నారు. గురువారం కాంగ్రెస్ పార్టీ 139వ అవిర్భావ దినోత్సవ్నా మండల పార్టీ అధ్యక్షుడుక ఉందూరు వెంకట్‌రెడ్డి అధ్యక్షతన హాలియాలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ప్రధాన సెంటర్‌లోని ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి అనంతరం కాంగ్రెస్ పార్టీ జెండాను అవిష్కరించారు. కార్య క్రమంలో కాంగ్రెస్ నాయకులు యడవల్లి నరేందర్‌రెడ్డి, మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి, పొదిల కృష్ణ, కుక్కడాల అంజనేయులు, రావుల రాంబాబు, కుందూరు రాజేందర్‌రెడ్డి, వెంపటి శ్రీనివాస్, నెర్మటి వెంకట్‌రెడ్డి, పాండునాయక్, వర్కాల శ్రీనివాస్‌రెడ్డి, నామని సుధాకర్, నకిరేకంటి సైదులు, మొయినుద్దీన్, చెరుపల్లి ముత్యాలు, బొంగరాల ఏసురాజు, మాధవరం నరేందర్‌రావు, నాగరాజు, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

# పలువురి నివాళులు

చిట్యాల, డిసెంబర్ 28, ప్రభాతవార్త:



చిట్యాల మున్సిపల్ కార్మికులు జిట్ట నర్సయ్య అనారోగ్యంతో మర ణించడం జరిగింది. మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన వెంకట్‌రెడ్డి నర్సమ్మ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మున్సిపల్ కార్యాలయం నుండి 10వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ మందడి రాందుర్గారెడ్డి, వైస్ చైర్మన్ కూరేళ్ల లింగస్వామి, కౌన్సిలర్లు బెల్లి సత్తయ్య, సిలువేరు మౌనిక శేఖర్, మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# కాల్వ పనులు పూర్తి చేసి సాగునీరు అందిస్తా

**చిట్యాల, డిసెంబర్ 28, ప్రభాతవార్త:** ధర్మరెడ్డిపల్లి, పిల్లాయిపల్లి కాల్వ పనులు పూర్తి చేసి ఈ ప్రాంత ప్రజలకు సాగునీరు అందిస్తానని లేనట్లయితే రాజకీయాల్లో ఉండనని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. గత ప్రభుత్వాలు ప్రజలను పట్టించుకోవడం పోలేదని విమర్శించారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రజలు పట్టించుకోవడం పోలేదని విమర్శించారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రజలు పాల్గొన్నారు. అభివృద్ధి పనులు చేపడుతానని తెలిపారు. గురువారం మున్సిపాలిటీ పరిధిలోని శివుడిని కూడా గ్రామంలో ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన వెంకట్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జడల చిన్నమల్లయ్య నాయక్ డిసిసి ప్రధాన కార్యదర్శి పోకల దేవదాస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎద్దులపురి కృష్ణ, కాటం వెంకటేష్, ఏర్పుల పరమేష్, మహాలింగం యాదవ్, బట్టు ఐలేష్, గొండ్ర మహేందర్‌రెడ్డి, దేవనక పెద్దులు తదితరులు ఉన్నారు.




# బాలబాలికల కబడ్డీ జట్ల ఎంపిక

హాలియా, ప్రభాతవార్త. డిసెంబర్ 28:
నల్లగొండ జిల్లా బాల బాలికల జూనియర్ కబడ్డీ జట్ల ఎంపికను ఈనెల 31వ తేదీన నాగార్జునసాగర్ హిల్‌కాలనీలోని బీసీ బాలుర పాఠశాలలో నిర్వహిస్తున్నట్లు జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు భూలోకరావు, జి.కర్తయ్యలు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈఎంపికల్లో బాల బాలికలకు 20 సంవత్సరాలు ఉండాలని, బాలురు 75 కేజీలు, బాలికలు 70 కేజీల బరువు కలిగి ఉండాలన్నారు. ఎంపికైన వారు జనవరి 11 నుంచి 14 వరకు సిద్దిపేట జిల్లా గజ్వేల్‌లో జరిగే తెలంగాణ 47వ అంతర్ జిల్లాల పోటీల్లో జిల్లా నుంచి పాల్గొనున్నట్లు తెలిపారు. ఈఎంపికకు జిల్లా అసోసియషన్ సభ్యులందరూ హాజరుకావాలి కోరారు.

# జెఎస్‌అర్ గ్రీన్ మోటార్స్‌ను ప్రారంభించిన ఎమ్మెల్సీ, బుసిరెడ్డి పౌండేషన్ చైర్మన్

హాలియా, ప్రభాతవార్త. డిసెంబర్ 28:



హాలియా మున్సిపాలిటీలో ఏర్పాటు చేసిన జెఎస్‌అర్ గ్రీన్ మోటార్స్ ఎలక్ట్రికల్ ద్విచక్ర వాహన షోరూంను నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి, బుసిరెడ్డి పౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డిలు గురువారం ప్రారంభించారు. ఈసందర్భంగా షోరూం ఓనర్స్ జనార్ధన్ రెడ్డి, సంతోష్‌రెడ్డిలు వారిని స్వాగతించి శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. కార్యక్మంలో అనుముల మండల ఎంపీపీ సుమతి పురుషోత్తం, యడవల్లి దిలీప్‌రెడ్డి, జనార్ధన్‌రెడ్డి, బుర్రి రాంరెడ్డి, నాగెండ్ల కృష్ణారెడ్డి, జిల్లా మున్సిపాల్ ఫోరం అధ్యక్షులు వర్ర వెంకట్‌రెడ్డి, ఈర్ల రామకృష్ణ, రాజయ్య, కత్తి లింగారెడ్డి, పాపిరెడ్డి, పల్‌రెడ్డి లక్ష్మాఎడ్డి, వీవీఎస్ ప్రసాద్, ముస్తాఫా, బుసిరెడ్డి మట్టారెడ్డి, వెంకన్న యాదవ్, అబ్దుల్ కరీం, వంగాల భాస్కర్‌రెడ్డి, గజ్జల నాగార్జునరెడ్డి, గజ్జల శివానందరెడ్డి, గడ్డం సజ్జన్, శీలం సైదిరెడ్డి, ఇస్రం లింగస్వామి , అనుము కోటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

చౌటుప్పల్, డిసెంబర్ 28 ప్రభాతవార్త



కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా గురువారం స్థానిక రాజీవ్ స్మారక భవన్‌లో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వ హించారు. కేక్ కట్ చేసి మిఠాయిలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ నాటి స్వాతంత్ర్య ఉద్యమంతో పాటు నేటి వరకు దేశాభివృద్ధిలో గాంధీ కుటుంబం నిరంతరం పాటు పడిందన్నారు. సోనియాగాంధీ సహసోపేతమైన నిర్ణయం తీసుకుని తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిందన్నారు. తెలంగాణ చరిత్ర ఉన్నంత కాలం సోనియాకు, కాంగ్రెస్ పార్టీకి ఈ ప్రాంత ప్రజలు రుణపడి ఉంటా రన్నారు. సోనియాగాంధీ రుణం తీర్చుకోవడం కోసం నేడు తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి అధికారం కట్టబెట్టారన్నారు. దేశంలో రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీదే అధికారమన్నారు. ఇందుకోసం ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, ఎంపిపి తాడూరి వెంకట్‌రెడ్డి, జెడ్పీటిసి చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, బ్లాక్, మండల, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, బోయ దేవేందర్, సుర్వి నర్సింహాగౌడ్ తదితరులున్నారు.

## ప్రజాపాలన కార్యక్రమం ప్రారంభం

*మునగాల, డిసెంబర్ 28 ప్రభాతవార్త*



తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీల్లో భాగంగా ఆరు గ్యారెంటీల్లో భాగంగా ఐదు గ్యారెంటీలకు సంబంధించి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమాన్ని గురువారం మండల పరిధిలోని మాధవరం గ్రామంలో ప్రారంభించారు. ప్రజాపాలన కార్యక్రమాన్ని ఎంపిపి యలకా బిందు నరేందర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రజలంతా ప్రభుత ్వ సంక్షేమ పథకాలు పొందడానికి ధరఖాస్తులు చేసుకోవా లన్నారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులు ప్రజల నుండి ధరఖాస్తులను సీ ్వకరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ నల్లపాటి ప్రమీల శ్రీనివాస్, వైస్ ఎంపిపి కొలిశెట్టి బుచ్చిపాపయ్య, సర్పంచ్ నంద్యాల విజయ లక్ష్మి శ్యాంసుందర్‌రెడ్డి, ఎంపిడివో విజయలక్ష్మి, ఎస్ఐ లోకేష్, పంచాయితీ కార్యదర్శులు, ప్రత్యేక అధికారులు, కౌంటర్ ఇంచార్జిలు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

*మునగాల, డిసెంబర్ 28 ప్రభాతవార్త*



మండల పరిధిలోని కలకోవ గ్రామంలో గురువారం భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ 139వ ఆవిర్భావ దినోత ్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని బొడ్రాయి సెంటర్‌లో నూతనంగా నిర్మించిన కాంగ్రెస్ పార్టీ దిమ్మెను గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జూకూరి గురవయ్య ప్రారంభించి పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బాణాసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భ ంగా ఆయన మాట్లాడుతూ దేశాభివృద్ధిలో కాంగ్రెస్ పార్టీ ప్రాధాన్యతను వివరించారు. కాంగ్రెస్ పార్టీ హయాంలోనే దేశం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పనస విజయ్‌కుమార్, దొంగరి అప్పారావు, దొంతగాని రవిబాబు, పనస సింహాద్రి, చిర్రా శ్రీనివాస్, తిప్పని వీరయ్య, పనస శంకర్, చిన్న శ్రీను, పనస పెద్దశ్రీను, కుడుముల వీరయ్య, సిద్దుల నాగేశ్వరరావు, బొడ్డుపల్లి శ్రీను, కుడుముల వెంకటేశ్వర్లు, పులి రాంబాబు, పనస సైదులు, పనస రమేష్, నాగేష్, తిరుపయ్య, లింగయ్య, ప్రదీప్, లక్ష్మి, గుండు భద్రమ్మ, రాచకొండ సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలకు సమాయాత్తం కావాలి

*నడిగూడెం, డిసెంబర్ 28 ప్రభాతవార్త*

స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులు సమాయాత్తం కావాలని, ఎన్నికలు ఎప్పుడు వచ్చినా పార్టీ ఆధిక్యతను నిలిపేందుకు కృషి చేయాలని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు దొంతగాని శ్రీనివాస్ అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో గురువారం జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజాపాలన గ్రామసభల్లో పార్టీ శ్రేణులు పాల్గొనాలన్నారు. త్వరలో పార్టీ గ్రామ కమిటీలను ఎన్నిక చేయనున్నట్లు తెలిపారు. ఆరు గ్యారెంటీలను అమలు చేసేందుకు ప్రభుత్వం గ్రామ సభ నిర్వహిస్తున్నందున ఉపయోగించుకోవాలన్నారు. నూతన ఓటర్ల నమోదు, జాబితాల పరిశీలనపై దృష్టిసారించాలన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికలకు పార్టీ అధిష్టానం నిర్ణయం మేరకు పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పల్లపు నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి గుండు నాగేశ్వరరావు, ఉపాధ్యక్షుడు షేక్ జహీర్, థామస్, వీరన్న, సీతయ్య, పిచ్చయ్య, రఫీ, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



## ఈ నెల 31న మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

*మునగాల, డిసెంబర్ 28 ప్రభాతవార్త*

ఈ నెల 31న స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి యలకా బిందు నరేందర్‌రెడ్డి అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపిడివో విజయలక్ష్మి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి మండలంలోని సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వివిధ శాఖల అధికారులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

## ఎన్నికల్లో బిజెపిని ఓడించాలి

*నడిగూడెం, డిసెంబర్ 28 ప్రభాతవార్త*

జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపిని ఓడించేందుకు మాదిగలు సిద్దంగా ఉండాలని కోదాడ నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ ఇంచార్జి చింతాబాబు మాదిగ అన్నారు. స్థానికంగా గురువారం జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. బిజెపి అభ్యర్థులను ఓడించేందుకు మాదిగలు ఇప్పటి నుండే కృషి చేయాలన్నారు. రాష్ట్ర ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మేడి పాపయ్య మాదిగ ఆదేశాల మేరకు నిర్ణయాలు తీసుకుంటున్నట్లు తెలిపారు. సంఘాన్ని బలోపేతం చేయాలన్నారు. ఉద్యమాలను ఉదృతం చేయాలన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టడం పట్ల హర్షం ప్రకటించారు. కుల వృత్తులను నమ్ముకున్న మాదిగలకు న్యాయం చేయాలన్నారు. డప్పు కొట్టే, చెప్పు కుట్టే మాదిగలకు రూ. 3 వేల పెన్షన్ అందజేయాలన్నారు. ఎమా ్మర్పీ ఎస్ మండల అధ్యక్షుడిగా బండారు గురవయ్య మాదిగను ఉపాధ్యక్షులుగా, బాణాల వీరబాబును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బాణాల అబ్రహాం, స్వామి, బొడ్డుపల్లి కృష్ణయ్య, బండారు శ్రీనివాస్, చంద్రశేఖర్, రాజా, మధు, నాగరాజు, సందీప్, వెంకటేశ్వర్లు, రవి తదితరులు పాల్గొన్నారు.

## ధనుర్మాస వేడుకలు

*నడిగూడెం, డిసెంబర్ 28 ప్రభాతవార్త*



స్థానిక శ్రీ కోదండరామస్వామి ఆలయంలో గురువారం ధనుర్మాస వేడుకలు అత్యంత ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వేకువజామున మహిళలు ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. గోదాదేవికి మంగళహారతులను సమర్పించారు. గాజులు, పసుపు, కుంకుమ, పట్టు వస్త్రాలను సమర్పించారు. ఆలయ అర్చకులు వరదాచార్యులు ఎంతో నిష్టతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ధనుర్మాస ప్రాధాన్యతను తెలియజేశారు. రత్నవరం, సిరిపురం, వేణుగోపాలపురం శ్రీకోదండరామస్వామి ఆలయాల్లో కూడా ధనుర్మాస వేడుకలు అత్యంత ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. తీర్థప్రసాదాల వినియోగంతో కార్యక్రమం ముగిసింది.

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

*అనంతగిరి, డిసెంబర్ 28 ప్రభాతవార్త*



మండల వ్యాప్తంగా గురువారం జాతీయ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని చనుపల్లి, అమీనాబాద్ తదితర గ్రామాల్లో జాతీయ కాంగ్రెస్ పార్టీ 139వ ఆవిర్భావ దినోత ్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాణాసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భ ంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముస్కు శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ దేశాభివృద్ధిలో కాంగ్రెస్ పార్టీ ప్రాధాన్యతను వివరించారు. కాంగ్రెస్ పార్టీ హయాంలోనే దేశం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. ఈ కార్యక్రమాల్లో ఎంపిపి చుండూరు వెంకటేశ్వరరావు, జడ్పీటీసీ ఉమా శ్రీనివాస్‌రెడ్డి, చనుపల్లి, అమీనాబాద్ సర్పంచ్‌లు కుమ్మరి గురవయ్య, ముత్తినేని సైదేశ్వరరావు, నాయకులు వెంకట్‌రెడ్డి, సాదె కోటేశ్వరరావు, కృష్ణ, కీత లక్ష్మీనారాయణ, సత్యనారాయణ, మీసాల లక్ష్మీనారాయణ, బాల్దూరి అంజయ్య, గోపతి సురేష్, రామినేని సత్యనారాయణ, నర్సి ంహారావు తదితరులు పాల్గొన్నారు.




## ప్రజా పాలనలో 192 ధరఖాస్తుల స్వీకరణ

*నడిగూడెం, డిసెంబర్ 28 ప్రభాతవార్త*



ప్రజా పాలనలో భాగంగా మండలంలోని తెల్లబెల్లి, ఎఖ్లాస్‌ఖాన్‌పేట, వల్లాపురం, రామాపురం గ్రామాలో గురువారం గ్రామసభలు నిర్వహించారు. రెండు టీమ్‌ల సభ్యులు నిర్ణయించిన సమయానికి గ్రామసభలు నిర్వహించారు. తెల్లబెల్లిలో 68 ధరఖాస్తులు, ఎఖ్లాస్‌ఖాన్‌పేటలో 26 ధరఖాస్తులు, వల్లాపురంలో 73 ధరఖాస్తులు, రామాపురంలో 25 ధరఖాస్తులు మొత్తంగా 192 ధరఖాస్తులు మొదటి రోజు స్వీకరించినట్లు అధికారులు తెలిపారు. స్పెషల్ ఆఫీసర్లు సతీష్‌కుమార్, వీరారెడ్డి, తహసీల్దార్ హేమామాలిని, ఎంపిడివో సయ్యద్ ఇమామ్‌లు మాట్లాడుతూ ప్రజాపాలనను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఐదు పథకాలకు సంబంధించి ధరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. గ్రామంలో ముందుగానే ధరఖాస్తుల ఫారాలను అందజేశారు. గ్రామస్తులకు ధరఖాస్తు ఫారాలను భర్తీ చేసే విషయమై అవగాహన కల్పించారు. కేంద్రాల వద్ద ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు దేవబత్తిని వెంకటనర్స య్య, గుజ్జా అనసూర్యమ్మ, దొడ్డి మానస నర్సి ంహారావు, వట్టికూటి చంద్రయ్య, ఎంపివో లింగారెడ్డి, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

*నడిగూడెం, డిసెంబర్ 28 ప్రభాతవార్త*

ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని మండల కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ఏపూరి సుధీర్ అన్నారు. గురు వారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ ప్రజాపాలనలో ఐదు పథకాలకు అర్హులంతా ధరఖాస్తులు చేసుకోవాలన్నారు. పార్టీలకతీతంగా అర్హులకు పథకాలు అందేలా చూడడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసే దిశగా కార్యాచరణ రూపొందించి అమలు చేస్తున్నట్లు తెలిపారు. పేద ప్రజల సంక్షే మానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ తోడ్పడుతుందన్నారు. సమస్యలను ఎమ్మెల్యే నలమాద పద్మావతిరెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలన్నారు.

## కోదాడ మున్సిపల్ చైర్మన్‌పై అవిశ్వాసం

*కోదాడ రూరల్, డిసెంబర్ 28 ప్రభాతవార్త*



కోదాడ మున్సి పల్ చైర్‌పర్స న్ వనపర్తి శిరీష లక్ష్మీనారాయణపై అవిశ్వాసం ప్రకటిస్తూ స్థానిక కౌన్సి లర్లు గురువారం జిల్లా కలెక్టర్‌కు లేఖను అందజేశారు. మున్సి పాలిటీలో 35 మంది కౌన్సి లర్లు ఉండగా ఒకరు చనిపోవడంతో కౌన్సి లర్ల సంఖ్య 34కు చేరింది. వీరిలో 27 మంది కౌన్సి లర్లు చైర్మన్‌కు వ్యతిరేకంగా అవిశ్వాసం ప్రకటిస్తూ కలెక్టర్‌కు లేఖను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ విశ్వాసంపై విధివిధానాలను పాటిస్తూ నిర్ణయం తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు, నాయకులు ముత్తవరపు పాండురంగారావు, చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, వంగవీటి రామారావు, కౌన్సి లర్లు పాల్గొన్నారు.

## ప్రజా పాలనలో ధరఖాస్తుల స్వీకరణ

మర్రిగూడ,28డిసెంబర్,ప్రభాతవార్త:

మర్రిగూడ మండలం వట్టిపల్లి గ్రామంలో జరిగిన ప్రజా పాలన కార్యక్రమానికి జెడ్పీ సిఈవో ఎన్.ప్రేమ్‌కరణ్‌రెడ్డి విచ్చేసి పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామంలో లబ్దిదారుల నుండి ధరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో ఎం.మోహన్‌రెడ్డి, సర్పంచులు స్వాతి ,నవీన్‌రెడ్డి, ఎంపిడివో వెంకటేశ్వర్‌రావు , ఆర్‌డబ్ల్యూఎస్ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

చండూరు.28డిసెంబర్,ప్రభాతవార్త:



చండూరు మున్సిపాలిటీ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ 139వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చండూరు మున్సిపాలిటీ కేంద్రంలో గల ఇందిరాగాంధీ విగ్రహంవద్ద మున్సిపల్ వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకటేష్ యాదవ్ పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో చండూరు పట్టణ కాంగ్రెస్ నాయకులు కారింగు రామ్మూర్తి, కేసాని కరుణాకర్‌రెడ్డి, భీమనపల్లి శేఖర్, నల్లగంటి మల్లేశం, అనంత చంద్రశేఖర్, అయితరాజు మల్లేష్, ఇరిగి వెంకటేశం, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విద్యాభివృద్ధికి దివీస్ తోడ్పాటు అభినందనీయం

చౌటుప్పల్, డిసెంబర్, 28 ప్రభాతవార్త




చౌటుప్పల్ మండల వ్యాప్తంగా గ్రామాల అభివృద్ధితో పాటు ప్రభుత్వ విద్యా సంస్థలను మరింత బలోపేతం చేయడం కోసం దివీస్ తోడ్పాటు ఎంతగానో తోడ్పడుతుందని ఎస్.లింగోటం సర్పంచు ఆకుల సునిత శ్రీకాంత్ అన్నారు. గ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు దివీస్ యాజమాన్యం సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని గురువారం ఆమె ప్రారంభించగా, డా॥జయంత్‌కుమార్ ఆద్వర్యంలో వైద్య పరీక్షలను నిర్వహించారు. ఉచితంగా సమకూర్చిన మందులను అందజేశారు. అనంతరం విద్యార్థులకు సమకూర్చిన స్కూల్ బ్యాగులు, సైండిల్స్‌ను అందజేశారు. దివీస్ తోడ్పాటును సద్వినియోగం చేసుకుంటూ ఉన్నత విద్యను అభ్యసించాలన్నారు. ఈ కార్యక్రమంలో దివీస్ సిఎస్ఆర్ ఇంచార్జీ వల్లూరి వెంకటరాజు, ఎస్.సాయికృష్ణ తదితరులున్నారు.

## రక్తదానం

మునగాల, డిసెంబర్ 28 ప్రభాతవార్త



అత్యవసర సమయంలో యువకుడు రక్తదానం చేయడం జరిగింది. గ్రామానికి చెందిన కప్పల భార్గవ్ కోదాడ ఆసుపత్రిలో మహిళ రక్తహీనతతో ప్రాణాపాయ స్థితిలో ఉందని సోషల్ మీడియాలో విషయాన్ని తెలుసుకున్న ఆయన హుటాహుటిన కోదాడ ఆసుపత్రికి చేరుకుని రక్తదానం అందించారు. గతంలో కూడా పలుమార్లు రక్తదానం చేసినట్లు తెలిపారు. ఆపదలో ఉన్న వారికి ఆర్థిక సహాయం కాకుండా అనారోగ్యంగా ఉన్న వారికి రక్తదానం చేయడం కూడా మహాదానం లాంటిదని అన్నారు. ప్రతి ఒక్కరు రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలన్నారు.

# ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పరిపాలన సాగాలి

### ... సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం

మర్రిగూడ,28డిసెంబర్,ప్రభాతవార్త:




నీళ్లు, నిధులు,నియామకాలకోసం పోరాడి సాధించుకున్న తెలంగాణను పది సంవత్సరాల కాలం టిఆర్ఎస్ ప్రభుత్వం భ్రష్టు పట్టించిందని సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం అన్నారు. గురువారం రోజు మర్రిగూడెం సిపిఐ కార్యాలయంలో జరిగి మండల కార్యవర్గ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ కోటి ఆశలతో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని, జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులు , ఎస్ఎల్‌బిసి సొరంగం ,మునుగోడు నియోజక వర్గం సాగు తాగునీరు అందించే చల్లగూడెం రిజర్వాయర్‌ను పూర్తి చేస్తే ఈ ప్రాంతం సస్యశ్యామలం అవుతుందని అన్నారు. మునుగోడు నియోజక వర్గంలో బెల్టు షాపులు లేకుండా తీసుకున్న ఎమ్మెల్యే నిర్ణయం మంచి పరిణామం అని అన్నారు. విచ్చలవిడిగా బెల్టుషాపులతో ప్రజల జీవన ప్రమా ణాలు తగ్గి అనేకమంది మరణిస్తున్నా గత ప్రభుత్వం ప్రోత్సహించిందన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలతో రైతులు, కార్మికులు తీవ్రంగా వ్యతిరేకంగా ఉన్నారని అన్నారు. సింగరేణి ఎన్నికల్లో సిపిఐ అనుబంధ సంఘం ఏఐటియుసి ఘన విజయం సాధించడం మళ్లి కమ్యూనిస్టులకు నూతనోత్సాహన్ని ఇచ్చిందన్నారు. రాబోయే రోజుల్లో గ్రామాలలో పార్టీ నిర్మాణాన్ని బలోపేతం చేసుకుని నిర్మించాలన్నారు. సురేష్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి ఈదుల భిక్షంరెడ్డి,మండల కార్యవర్గ సభ్యులు చంలం పాండురంగారావు, బుర్ర శేఖర్, నిరంజన్,తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

చౌటుప్పల్, డిసెంబర్ 28 ప్రభాతవార్త




మునుగోడు అభివృద్ధి ప్రధాత ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలు అమలు చేయడం కోసం నిరంతరం పాటుపడుతున్నామని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. చౌటుప్పల్ మున్సిపాలిటీలోని 1,2,3 వార్డుల్లో గురువారం ర్పజా పాలన సభలను ఆర్డిఓ జగన్నాధరావు, ఎసిపి మొగిలయ్యలతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపర్చిన పథకాలను అమలు చేయడం కోసం ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతుమన్నామన్నారు. ప్రజా ప్రభుత్వాన్ని ఎన్నుకున్న ప్రజలకు ఈ సందర్భంగా ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా వార్డు కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, వివిధ శాఖల అధి కారులు తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా మండలంలోని దామెర, చింతలగూడెం, గుండ్ల బావి, కాట్రేవు గ్రామాల్లో గ్రామ సభలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి ఆరు గ్యారంటీ పథకాలకు సంబం ధించిన దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమాల్లో ఎంపిపి తాడూరి వెంకట్‌రెడ్డి, జెడ్పీటిసి చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, నియోజకర్గ ప్రత్యేక అధికారి పద్మజా రాణి, అటవీ శాఖ అధికారి శ్రీలక్ష్మి, తహాశీల్దార్ హరిక్రిష్ణ, ఎంపిడిఓ సందీప్‌కుమార్, సిఐ దేవేందర్, ఆయా గ్రామాల సర్పంచులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అయోధ్య పూజిత అక్షిత పంపిణీ

బీబీనగర్, డిసెంబర్, 28 ప్రభాతవార్త



బీబీనగర్‌లోని శ్రీ పంచముఖ హనుమాన్ దేవాలయంలో శ్రీ రామజన్మ భూమి తీర్థ క్షేత్ర వారి ఆద్వర్యంలో అయోధ్య నుంచి వచ్చిన పూజిత అక్షింతలను మండలంలోని గ్రామాలకు కళశాల రూపంలో గురువారం పంపిణీ చేశారు. జనవరి 22న జరిగే అయోధ్య రామ జన్మభూమి నూతన దేవాలయ ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం సందర్భంగా జనవరి 1 నుంచి అన్ని గ్రామాల్లో ఈ అక్షింతలను నివేదన పత్రం మందిర పోటో గడపగడపకి పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో విహెచ్‌పి తెలంగాణ సహ్ కార్యదర్శి తోట భాను ప్రసాద్ మాట్లాడుతూ అన్ని దేవాలయాల్లో జనవరి 22న అయోధ్య ప్రాణ ప్రతిష్ఠ సందర్భంగా సాయంత్రం ఐదు దీపాలు వెలిగించి మరో దీపావళిని జరుపుకోవాలన్నారు. ఉదయం 11 గంటల నుంచి 12 గంటల వరకు రామనామ సంకీర్తన చేసి 12 గంటల నుంచి అయోధ్య ప్రత్యక్ష కార్యక్రమాన్ని అందరూ కలిసి ఒక్క చోటే వీక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో పోటోళ్ల శ్యామ్‌గౌడ్, గోళి నరేందర్‌రెడ్డి, గడ్డం బాల్‌రెడ్డి, సందిగారి బస్వయ్య, చెరుకు అచ్చయ్య, సత్యనారాయణ, బింగి శ్రీనివాస్, బోయపల్లి నర్సిరెడ్డి, మండల వెంకటేశం, మంగళంపల్లి గోపాల్, కొలను లక్ష్మారెడ్డి, పంచముఖి దేవస్థాన కమిటీ సభ్యులు, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులున్నారు.

## ప్రారంభమైన ప్రజా పాలన కార్యక్రమం

### ...అభయహస్తం ధరఖాస్తు ఫారాల పంపిణి

చండూరు.28డిసెంబర్,ప్రభాతవార్త:

చండూరు మున్సిపాలిటీలో గల రెండవ వార్డులో, మున్సిపల్ కమీషనర్ వెంకట మణి కరణ్,8వ వార్డులో కౌన్సిలర్, మాజి ఎంపిపి తోకల వెంకన్నలు గురువారం ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా ధరఖాస్తు ఫారాల పంపిణి కార్యక్రమం ప్రారంభించారు. ఇందుకు సంబందించిన ధరఖాస్తు ఫారాలను ధరఖాస్తుదారులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ గురుజ యాదయ్య,గండూరి నగేష్,నక్కపోతు సురేష్,సంఘపు సురేష్ శ్రీను,తదితరులు పాల్గొన్నారు.




## కాంగ్రెస్ పార్టీ 139వ ఆవిర్భావ దినోత్సవం

మర్రిగూడ,28డిసెంబర్,ప్రభాతవార్త:



మర్రిగూడ మండల కేంద్రంలో రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్‌పార్టీ 139వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం కాంగ్రెస్‌పార్టీ శ్రేణులు పార్టీ జెండా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాస చంద్రశేఖర్, మాజి ఎంపిటిసి వెంకటయ్య,పేట బాలయ్య, ఈద రాములు, గ్యార యాదయ్య, పగడాల యాదయ్య, చంద్రయ్య,ఒంపు వెంకటయ్య, చిన్న అంజయ్య,ఎండి అశోక్,తదితరులు పాల్గొన్నారు.

# సాధాసీదాగా రాజాపేట మండల సర్వసభ్య సమావేశం

**రాజాపేట ప్రభాతవార్త:**

రాజాపేట మండల కేంద్రంలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఎంపీడీఓ జ్ఞాన ప్రకాష్ ఆధ్వర్యంలో ఎంపీపీ గోపగాని బాలమణి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ.. గత సమావేశం నుండి నేటి వరకు మండలంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలకు ఒక్కొక్కరుగా వచ్చి వివరించాలని మండల అధికారులను ఆదేశించారు. నేటి నుండి జనవరి 6 వరకు ప్రజా పాలనలో భాగంగా అభ్యాసం 6 గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎంపీఓ దినాకర్ మాట్లాడుతూ.. ప్రతి గ్రామానికి అధికారులు వచ్చి దరఖాస్తులు స్వీకరిస్తారని, ఆరు గ్యారంటీలు ఒకటే దరఖాస్తులో నింపి ఇవ్వాలన్నారు. ఏమైనా సందేహాలు ఉంటే అధికారులు వాటిని అప్పుడే పరిష్కరిస్తారు. సర్పంచ్‌లకు ఇది చివరి సర్వసభ్య సమావేశం కావడంతో సర్పంచులందరూ వారికి సహకరించిన అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలేరు



మార్కెట్ కమిటీ చైర్మన్ మోత్కుపల్లి జ్యోతి ప్రవీణ్, జడ్పీటీసీ చామకూర గోపాల్ గౌడ్, ఎంపీడీఓ జ్ఞాన ప్రకాష్ రావు, ఎంపీపీ గోపగాని బాలమణి యాదగిరి గౌడ్, ఎంపీఓ దినకర్, మండల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## విరాళం అందించిన దాతకు సత్కారం

**రాజాపేట ప్రభాతవార్త:**



అయోధ్య రామ మందిర విగ్రహాల ప్రాణప్రతిష్ట ప్రారంభోత్సవం జనవరి 22వ తేదీన రోజున రాజాపేట మండలం పారుపల్లి గ్రామంలో అన్నప్రసాదం, గ్రామంలో తోరణాలంకారణ, సౌండ్స్ సిస్టమ్ నిర్వహన కోసం కట్కూరి మల్లారెడ్డి కుమారుడు కట్కూరి విజయ్ కుమార్ రెడ్డి(శ్రీరామ్ బేకరి) నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమం నిర్వహన కోసం అడిగిన వెంటనే రూ.50వేలు విరాళం అందించారు. ఈ సందర్భంగా జాతకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## లారీ ఢీ కొని వ్యక్తి మృతి

**మఠంపల్లి డిసెంబర్ 28 ప్రభాతవార్త**



లారీ ఢీ కొని వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని బక్కమంతులగూడెం వద్ద గురువారం చోటు చేసుకుంది.దీనికి సంబంధించి స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గరిడేపల్లి మండలం అలింగాపురం గ్రామానికి చెందిన ఎడవెల్లి వెంకటేశ్వర్లు(55) హుజూర్‌నగర్ నుండి మోటార్‌సైకిల్‌పై వెళు తుండగా బక్కమంతులగూడెం సమీపంలో కల్వర్ట్ వద్దకు చేరు కోగానే మఠంపల్లి నుండి హుజూర్‌నగర్‌వైపు వెళుతున్న లారీ అతివేగంగా ఎడవెల్లి వెంకటేశ్వర్లును ఢీ కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు.ఎడవెల్లి వెంకటేశ్వర్లు బావమరిది జమ్మిగుంపుల శ్రీనివాసరావు ఫిర్యాదు మేరకు మఠంపల్లి ఎస్ఐ బాలకృష్ణ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## గుంటి పిచ్చయ్యకు బాపు ఆత్మీయ పురస్కారం

**మఠంపల్లి డిసెంబర్ 28 ప్రభాతవార్త**



మండలకేంద్రానికిచెందిన రంగస్థల కళాకారుడు గుంటి పిచ్చయ్యకు బాపు ఆత్మీయ పురస్కారం-2023 అందించారు.ఆయన విశిష్ట సేవలకుగుర్తుగా ఈ పురస్కారం లభించింది.ప్రముఖ దర్శకులు,చిత్రకారులు,చిత్ర బ్రహ్మ బాపుగారి 90వ జయంతి సందర్భంగా హైదరాబాద్ చిక్కడపల్లి త్యాగరాయగాన సభవేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పిచ్చయ్యకు పురస్కారం అందజేశారు.పిచ్చయ్య కళారంగానికి అందిస్తున్న విశిష్ట సేవలను గుర్తించి ఈ పురస్కారాన్ని అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు.సెన్సార్ బోర్డు మాజీ మెంబర్ భూమినపల్లి నర్సింహామూర్తి, ప్రముఖ సినీనటులు గుండు సుదర్శన్,సమీర్ చేతుల మీదుగా గుంటి పిచ్చయ్యకు ఈ అవార్డును అందజేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర తొలి స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి,శ్రీమతి హైమావతి,డా.వంశీ రామరాజు,ప్రముఖ సినీనటులు జి.ఎల్.శ్రీనివాస్,మురళీధర్,ముకుందరాయులు తదితరులు పాల్గొన్నారు.

## బీర్ల ఐలయ్యను మర్యాపూర్వకంగా కలిసిన పుల్లూరి వెంకటేశం

**యాదగిరిగుట్ట ప్రభాతవార్త:**



యాదగిరిగుట్ట పట్టణంలోని బీర్ల నిలయంలో ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యను యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేటకు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త బిల్డర్ పుల్లూరి వెంకటేశం మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యేగా గెలుపొందినందుకు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యను కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రొఫెసర్ బెల్లంకొండ రాజశేఖర్‌కు డాక్టరేట్

**హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 28 ప్రభాతవార్త**



హుజూర్‌నగర్ మండలంలోని లింగగిరి గ్రామానికి చెందిన ప్రొఫెసర్ రాజశేఖర్‌కు డా.బి ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ డాక్టరేట్ ప్రదానం చేసింది. ఎడ్యుకేషన్ విభాగం లో ఆయన ఈ డాక్టరేట్ పొందారు.ప్రొఫెసర్ రాజశేఖర్‌కు ఇది 3వ డాక్టరేట్.ఆయన గతంలో కాకతీయవిశ్వవిద్యాలయం నుండి ఎంబిఏ లో ఒక డాక్టరేట్‌ను,అలాగే వెంకటేశ్వర యూనివర్సిటీ నుండి సైకాలజీలో 2వ డాక్టరేట్‌ను పొందగా 3వ డాక్టరేట్‌ను ఎడ్యుకేషన్ విభాగంలో డా.బిఆర్.అబేద్కర్ యూనివర్సిటీ నుండి పొందారు.ప్రొఫెసర్ రాజశేఖర్‌కు అనేక అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలకువెళ్లి అనేక పరిశోధనా పత్రాలు సమర్పించడం జరిగింది.రాజశేఖర్ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో రిజిస్ట్రార్, విసి,పిఆర్‌వో వంటి బాధ్యతలను గతంలో నిర్వహించారు. ప్రస్తుతంఆయన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ఎంబిఏ విభాగంలో సీనియర్ ప్రొఫెసర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం

**మఠంపల్లి డిసెంబర్ ప్రభాతవార్త**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామిఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మీసమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు.ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్ కుమార్,మట్టపల్లిరావు,కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్,అర్చకులు రామాచార్యులు,పద్మనాభాచార్యులు,బదరీనారాయణాచార్యులు,లక్ష్మినర్సింహమూర్తి,ఆంజనేయాచార్యులు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అభయహస్తం గ్యారెంటీలకు ధరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం ప్రారంభం

**యాదగిరిగుట్ట ప్రభాతవార్త:**



యాదగిరిగుట్ట పట్టణంలో గురువారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 6 గ్యారంటీలలో భాగంగా ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అభయ హస్తం 6 గ్యారంటీలకు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమాన్ని యాదగిరిగుట్ట పట్టణంలోని 7.8 వార్డులలో ప్రారంభించిన యాదాద్రి మున్సిపల్ చైర్మన్ ఎరుకల సుధాహేమేందర్ గౌడ్, 8వ వార్డు కౌన్సిలర్ ముక్కర్ల మల్లేష్ యాదవ్, కోఆప్షన్ సభ్యులు పెరబోయిన పెంటయ్య, మున్సిపల్ కమిషనర్ అజయ్ కుమార్ రెడ్డి, ఏఈ నవీన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆవిర్భాం సందర్భంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో బీర్ల

**యాదగిరిగుట్ట ప్రభాతవార్త:**



యాదగిరిగుట్ట పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని, ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరువ చేయాలనే సంకల్పంతో అభయహస్తం

తిప్పర్తి, డిసెంబర్ 28, (ప్రభాతవార్త):
ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరువ చేయాలనే సంకల్పంతో అభయ హస్తం దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు అదనపు కలెక్టర్ (రెవిన్యూ) జె. శ్రీనివాస్ తెలిపారు. గురువారం నాడు నల్లగొండ మున్సిపాలిటీ పరిధిలోని డైట్ కళాశాలలో 5వ వార్డు, 21వ వార్డు, తిప్పర్తి మండల రాయినిగూడెం గ్రామంలో అభయహస్తం దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి దరఖాస్తుల ను ఉచితంగా అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు. మున్సిపాలిటీలో వార్డుల వారీగా, గ్రామీణ ప్రాంతాలలో గ్రామపంచాయతీల వారిగా ఈదరఖాస్తులను పంపిణీ చేసి ఆయా పథకాలకు సంబంధించిన వివరాలు నమోదు చేసి అధికారులు స్వీకరిస్తారని ఆయన తెలిపారు. అభయ హస్తం ఐదు గ్యారెంట లలో భాగంగా గ్యారెంటీలో భాగంగా మహాలక్ష్మి,రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, గృహజ్యోతి, చేయూత పథకాల కోసం దరఖాస్తులు వివరాలతో అందజేయాలని కోరారు. అదేవిధంగా కార్యక్రమాలో రాష్ట్ర ముఖ్యమంత్రి



సందేశాన్ని అధికారులు ప్రజలకు చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రవి, మున్సిపల్ కమీషనర్ కందుకూరి వెంకటేశ్వర్లు, 5వ వార్డు కౌన్సిలర్ పున్న గణేష్, 12వ వార్డు కౌన్సిలర్ ఇబ్రహీం, పాల్గొన్నారు.

## ప్రజా పాలనలో ధరఖాస్తుల వెల్లువ

నాంపల్లి.28డిసెంబర్,(ప్రభాతవార్త):



కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల వద్దకు పాలనలో భాగంగా గురువారం మండలం లోని బండి తిమ్మాపురం గట్లమల్లేపల్లి,రాందాస్ తండా, నర్సింహుల గూడెం గ్రామాలలో ప్రజలనుండి ధరఖాస్తుల స్వీకరణ కార్య క్రమాన్ని ప్రారంభించారు. ప్రజలనుండి 5 గ్యారెంటీలపై1101 ధరఖాస్తులు అధికారులు స్వీకరించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్, తహసీల్దార్ దేవ్‌సింగ్, ఎంపిడివో శేషుకుమార్, డిటి ఇసాక్, వెలు సత్య నారాయణ, సూపరిండెంట్, జాకీర్, పంచాయతీ ఏఈ సతీష్‌రెడ్డి, సిబ్బంది ,తదితరులు పాల్గొన్నారు.

## అప్పనాల వీరస్వామి మృతి బాధాకరం

### .... మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్

దేవరకొండ,28డిసెంబర్,(ప్రభాతవార్త):
దేవరకొండ మండలం భీమనపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు అప్పనాల వీరస్వామి మృతి బాధాకరం అని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు , దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. గురువారం వీరస్వామి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంకట జడ్పీటిసి మారుపాకుల సురేష్‌గౌడ్, వైస్ ఎంపిపి చింతపల్లి సుభాష్‌గౌడ్, మునుకుంట్ల వెంకట్‌రెడ్డి, పిఏసిఎస్ డైరెక్టర్ కడారి తిరుపతయ్య, యాదవ్, బిఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేముల రాజు, ఎర్ర కృష్ణ, అప్పనాల తిరుమల్, రాజేష్, వార్డు మెంబర్ కడారి శ్రీను, బొద్దుపల్లి



శంకరయ్య, ఏడుకొండలు,లింగంపల్లి యాదయ్య, పగిళ్ల చంద్రయ్య, గుండాల వెంకట్‌యాదవ్, పగిళ్ల అంజి, జబ్బు రామలింగం, పగిళ్ల లక్ష్మయ్య, సురాకరపు శేఖర్ గౌడ్, కడారి మల్లేష్ యాదవ్, పగిళ్ల శ్రీను, భీనమోని శివయాదవ్, హరికృష్ణ, రాందాస్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, ఉన్నారు.

## వేములను పరామర్శించిన నాయకులు

నార్కట్‌పల్లి, డిసెంబర్ 28 (ప్రభాతవార్త



నార్కట్‌పల్లి పట్టణ కేంద్రానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వేముల నర్సింహ్మా ఇటీవలి అనారోగ్యం కారణంగా శస్త్ర చికిత్స చేయించుకుని ఇందివద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు.విషయం తెలుసుకున్న మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొండూరు శంకర్ , ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి నర్సింహ్మా, సీనియర్ నాయకులు కత్తు తులసీదాస్‌లు ఆయన నివాసంలో నర్సింహ్మను పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.ఆయన వెంట కొప్పు రాము, తొలుసూరి నర్సింహ్మా, జాల సైదులు, సిలివేరు వెంకటరమణ, బోయపల్లి నర్సింహ్మ తదితరులు ఉన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

కేతేపల్లి, డిసెంబర్ 28, (ప్రభాతవార్త):



కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కంపసాటి యాదవ్ కేతేపల్లి స్థానిక ఇందిరా గాంధీ విగ్రహంకు పూలమాల వేసి జెండా ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో ఎంపిటిసి పెరు మాల్ల శేఖర్, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు నకిరేకంటి మంగమ్మ, మాజీ జెడ్పిటిసి జటంగి వెంకటనర్సయ్య, కిసాన్‌సెల్ కోఆర్డినేటర్ మహేందర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కోట పుల్లయ్య, గ్రామ శాఖల అధ్యక్షులు, బయ్య ముత్తయ్య, గుర్రం సైదిరెడ్డి, సుంకరి శేశయ్య, ఉప్పల పహాడ్ సర్పంచ్ గుర్రం వెంకట్‌రెడ్డి, కొర్లపాడ్ సర్పంచ్ ఎంపిటిసి ప్రవీణ్, రమేష్, మాజీ ఎంపిటిసి మట్టి సల్మాన్, ఎన్ఎస్‌యుఐ జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లి అంజన్ యాదవ్, ఎన్ఎస్‌యుఐ నాయకులు మున్న అశోక్ కుమార్, అయితగోని వెంకట్, వీరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## దేవరకొండ మున్సిపాలిటీలో ప్రజా పాలన

### ... 20 వార్డులకు గాను ప్రతి వార్డుకు 5 కౌంటర్లు ఏర్పాటు
### ...మొదటిరోజు 1569 ధరఖాస్తుల స్వీకరణ
### ...కమీషనర్ వెంకటయ్య

దేవరకొండ,28డిసెంబర్,(ప్రభాతవార్త):



దేవరకొండ మున్సిపాలిటీ పరిధిలో గురువారం మొదటిరోజు ప్రజా పాలన కార్యక్రమంలో 1569 ధరఖాస్తులు స్వీకరించినట్లు మున్సిపల్ కమీష నర్ వెంకటయ్య తెలిపారు. గురువారం రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీ పథకాల అమలు కోసం ఏర్పాటు చేసిన ప్రజా పాలన కార్యక్రమంలో ప్రజలనుండి అధికారులు ధరఖాస్తులు స్వీకరించారు. 20 వార్డులకు గాను ప్రతి వార్డుకు 5 కౌంటర్లు ఏర్పాటు చేసి ధరఖాస్తులు స్వీకరించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో 5టీంల అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## అందరికీ సంక్షేమపథకాలను అందించడమే ప్రభుత్వ లక్ష్యం - వేముల

నార్కట్‌పల్లి, డిసెంబర్ 28 (ప్రభాతవార్త



ప్రజాసంక్షేమానికి కట్టుబడిన కాంగ్రెస్ పార్టీ పాలనలో అందరికీ సంక్షేమపథకాలు అందేలా చూస్తుందని నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం అన్నారు. గురువారం ప్రజాపాలనలో భాగంగా మండలంలోని చెర్వు గట్టు గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో సంక్షేమపథకాలకు సంబంధించిన దరఖాస్తుల స్వీకరణకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించి మాట్లాడారు. ఇచ్చిన హామీలను నెవేర్చే నిర్దిష్టమైన పార్టీ కాంగ్రెస్ అని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రాన్ని అభివద్ధి పథంలో నడిపించేందుకు అందరం కలిసి కృషి చేయాలని అన్నారు. అనంతరం ఆయనను గ్రామ నాయకులు ఘనంగ సన్మానించారు. కార్యక్రమంలో ఎంపిడిఓ, మండల ప్రత్యేక అధికారి, మండల వివిధ శాఖల అధికారులు, మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉశయ్య, ఎంపిటిసి పాశం శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ నేతగాని కృష్ణ, శంకర్, వారాల రమేశ్, రాజు, స్వామి, శశిధర్ రెడ్డి , సమ్మద్ పాల్గొన్నారు.

## పదోన్నతులు పొందిన ఉపాధ్యాయులకు సన్మానం

నాగార్జునసాగర్, డిసెంబర్ 28, (ప్రభాతవార్త):



నాగార్జునసాగర్ పైలాన్‌కాలనీ ప్రభుత్వ అభిరామేశ్వర ఉన్నత ఆదర్శ పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేసి ఇతర ప్రభుత్వ పాఠశాలలకు పదోన్నతిపై వెళ్ళిన వారికి గురువారం అభిమేశ్వర ఆదర్శ పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థులు శాలువాలు కప్పి వారికి ఘన సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శేషు తదితర ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

## క్షతగాత్రుడిని పరామర్శించిన పల్లె రవికుమార్

మర్రిగూడ.28డిసెంబర్,(ప్రభాతవార్త):
మండలంలోని వట్టిపల్లి గ్రామానికి చెందిన మర్రిగూడ ఆంధ్రప్రభ రిపోర్టర్ కొంపల్లి నాగరాజుగౌడ్ తండ్రి రాములు గత వారం రోజుల క్రితం వృత్తిలో భాగంగా తాడు ఎక్కుతుండగా కాలు జారి పడటంతో ఎడమచెయ్యి మనికట్టులో విరిగింది.విషయం మర్రిగూడ గౌడసంఘం మండల అధ్యక్షులు పందుల రాములు ద్వారాఅలస్యంగా తెలుసుకున్న మాజీ గౌడ గీత కార్పోరేషన్ చైర్మన్ పల్లె రవికుమార్‌గౌడ్ గురువారం వట్టిపల్లి గ్రామంలో రాములుని పరామర్శించారు. వారి వెంట రాజు, నాగరాజు, నరేష్, గౌడ సంఘం నాయకులు ఉన్నారు.



# పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే బిఎల్ఆర్

## అభయ హస్తం దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం

**మిర్యాలగూడ,డిసెంబర్ 28 ప్రభాతవార్త**

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడి (బిఎల్ఆర్) అన్నారు. గురువారం కాంగ్రెస్ ప్రజా పాలన అభయహస్తం అరు గ్యారంటీలకు కార్యక్రమం పట్టణంలోని 1వ వార్డు చైతన్యనగర్‌లో లాంచనంగా ఎమ్మెల్యే బిఎల్అర్ ప్రారంభించారు. అనంతరం వార్డు సభల్లో బిఎల్అర్ మాట్లాడుతూ పేద ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించేందుకు ప్రభుత్వం ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. 6 జనవరి వరకు నిర్వహించే కార్యక్రమంలో అరు గ్యారెంటిల దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందన్నారు. పార్టీలకతీతంగా ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. నల్లగొండ జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజాపాలన కార్యక్రమం జిల్లా అంతటా విజయవంతం చేసేందుకు పకడ్బందీగా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలు అభయహస్తం 6 గ్యారంటీల కోసం దరఖాస్తులను అందజేసే ప్రజాపాలన కార్యక్రమాన్ని వినియోగించుకోవాలన్నారు. అనంతరం దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అర్డీఓ బి.చెన్నయ్య, కమిషనర్ పూర్ణచందర్‌రావు, కౌన్సిలర్లు జయలక్ష్మిజలందర్‌రెడ్డి, ముదిరెడ్డి నర్సిరెడ్డి, రవినాయక్, రుణాల్‌రెడ్డి, చల్లా నాగమ్మవెంకన్నయాదవ్, ఎంఇఓ బాలాజీనాయక్, మండల స్పెషల్ అఫీసర్లు,వివిధశాఖల అధికారులు, సిబ్బందితో పాటు డిసిసి అధ్యక్షులు శంకర్‌నాయక్, కాంగ్రెస్ నాయకులు నూకల వేణుగోపాల్‌రెడ్డి, మేకల శ్రీనివాస్, సారెడ్డి శంకర్‌రెడ్డి, గుండు నరేందర్‌గౌడ్, బంటు లక్ష్మినారాయణ, అంబటి కృష్ణ, అవుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.






# ప్రజల వద్దకే ప్రజాపాలన.. దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం

## మిర్యాలగూడ ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి

**మిర్యాలగూడ రూరల్, డిసెంబర్ 28 ప్రభాతవార్త**

ప్రజా సమస్యల పరిష్కారం కొరకు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమం గురువారం మిర్యాలగూడ మండలంలోని తక్కెళ్లపాడ్‌తండా, కొత్తపేట, జాలుబాయితండా, రుద్రారం, కుంటతండాలలో ప్రారంభమైంది. మిర్యాలగూడ ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని 46 గ్రామపంచాయతీలలో ఈనెల 28 నుండి జనవరి 6 వరకు నిర్వహిస్తున్న ప్రజాపాలన కార్యక్రమంలో అర్హులైన లబ్ధిదారుల నుండి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధామ్యాలైన మహాలక్ష్మి, గృహజ్యోతి, చేయూత, రైతుభరోసా, ఇందిరమ్మఇండ్ల కార్యక్రమాలతో ప్రభుత్వం అమలు చేస్తున్న అభయహస్తం పథకంలో అయా గ్రామాల నుండి టీమ్ అధికారులు 393 దరఖాస్తులు స్వీకరించినట్లు అమె తెలిపారు. గ్రామసభల ద్వారా స్వీకరించే దరఖాస్తుల ఫారాలను లబ్దిదారులకు ప్రభుత్వమే ఉచితంగా అందిస్తుందని, దరఖాస్తుతో పాటు దరఖాస్తుదారు పాస్‌ఫోటో, అవసరమైన ధ్రువపత్రాలను అందజేయాలన్నారు. రేషన్‌కార్డు కొరకు దరఖాస్తు చేసుకునే లబ్దిదారులు ప్రత్యేకంగా అందజేయాలన్నారు. షెడ్యూల్ ప్రకారం అయా గ్రామాల్లో గ్రామసభలు ముగిసినప్పటికీ లబ్దిదారులందరూ అందోళణ చెందకుండా వచ్చే నెల 6లోగా సంబంధిత పంచాయతీ కార్యదర్శులకు దరఖాస్తులు సమర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ సిఐ ముత్తినేని సత్యనారాయణ, స్పెషల్ అఫీసర్ జూలకంటి వెంకట్‌రెడ్డి, ఎస్ఐ నర్సింహులుగౌడ్, ఎంపిటిసి అవుల రజితదేవేందర్‌రెడ్డి, మండల విద్యుత్ ఎఇ అమర్‌సింగ్‌నాయక్, అర్‌డబ్ల్యుఎస్ ఎఇలు మౌనిక, ఉమాదేవి, సర్పంచులు బచ్చు లక్ష్మిదేవమ్మసాయన్న, బొడ్డు మల్లయ్యయాదవ్, మెడికల్ అఫీసర్ మోహినోద్దీన్, పంచాయతీ కార్యదర్శులు మాతంగి నవీన్‌కుమార్, బంటు సైదులు, సృజన, ప్రశాంత్, సురేష్, అంగన్‌వాడీ టీచర్లు, అశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.




# పోటు శ్రీనివాసరావు జీవితం ఆదర్శప్రాయం



**మునగాల, డిసెంబర్ 28 ప్రభాతవార్త:**

పోటు శ్రీనివాసరావు జీవితం పలువురికి ఆదర్శప్రాయమని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని కొక్కిరేణి గ్రామంలో ఏర్పాటు చేసిన పోటు శ్రీనివాసరావు సంస్మరణ సభలో ఆమె ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. శ్రీనివాసరావు మిలిటెంట్ కార్యకర్తగా ఎర్రజెండా పట్ల అచెంలచమైన విశ్వాసం కలిగిన నాయకుడని, నిరంతరం ప్రజల విశ్వాసం కలిగిన నాయకుడని పేర్కొన్నారు. తన జీవిత కాలంలో ప్రజా సమస్యలపై పనిచేసే వ్యక్తులు చిరస్మరణీయులన్నారు. శ్రీనివాసరావు మృతి సిపిఎం పార్టీకి, ఈ ప్రాంతంలో కమ్యూనిస్టు ఉద్యమానికి తీవ్ర నష్టమన్నారు. నందిగామ సైదులు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, మట్టిపల్లి సైదులు, బుర్రి శ్రీరాములు, వ్యకాస జిల్లా అధ్యక్షుడు ముల్కలపల్లి రాములు, దేవరం వెంకటరెడ్డి, జుట్టుకొండ బసవయ్య, చందా చంద్రయ్య, మిట్టగణుపుల ముత్యాలు, వట్టెపు సైదులు, మాజీ సర్పంచ్ వక్కవంతుల ప్రభాకర్‌రావు, రావులపెంట వెంకన్న, నిడిగొండ శంభయ్య, ఉపసర్పంచ్ రావులపెంట బ్రహ్మం, రేఖ లింగయ్య, ఇంటూరు హుస్సేన్, ముల్కలపల్లి సైదులు, యానాల సోమయ్య, పోటు గోపాలరావు, మేడేపల్లి ప్రసాద్, పోటు పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# చిమిర్యాల సొసైటీ చైర్మన్‌పై అవిశ్వాసం



**కోదాడ రూరల్, డిసెంబర్ 28 ప్రభాతవార్త**

మండల పరిధిలోని చిమిర్యాల ప్రాధమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్ ముత్తవరపు రమేష్‌పై అవిశ్వాసం పెట్టేందుకు 9 మంది డైరెక్టర్లు గురువారం సూర్యాపేట జిల్లా కోఆపరేటివ్ అధికారి శ్రీధర్‌ను కలిసి అవిశ్వాస తీర్మాన కాపీని అ ందజేశారు. సొసైటీలో మొత్తం 13 మంది డైరెక్టర్లు ఉండగా 9 మంది సంతకాలు చేశారు. డీసీవోను కలిసిన వారిలో డైరెక్టర్లు గద్దె నరేందర్, పత్తిపాక రామకృష్ణ, కనగాల నరసింహారావు, ముంద్ర నరేష్, యరమాల కుమారి, పిల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# మొదలైన ప్రజా పాలన సదస్సులు

## అన్ని పథకాలకు ఒకటే ధరఖాస్తు

## ప్రజా పాలన ప్రత్యేక అధికారి రాములు నాయక్

**చందంపేట.28డిసెంబర్,ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీల అభయ హస్తం కార్యక్రమం కింద ధరఖాస్తులను గురువారంనుండి జనవరి 6వ తేదీ వరకు స్వీకరించనున్నట్లు చందంపేట మండల ప్రజా పాలన ప్రత్యేక అధికారి ,చందంపేట ఎంపిడివో రాములు నాయక్ అన్నారు. గురువారం మండలంలోని చందంపేట,బిల్డింగ్ తండా ,మోత్యతండా, బుడ్డోని తండాలలో కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిద శాఖలకు చెందిన బృందం రోజుకు నాలుగు గ్రామాలు, వార్డులలో ప్రజాపాలన కార్యక్రమం నిర్వహిస్తారని, డిసెంబర్ 31, జనవరి 1 సెలవు దినాలు మినహాయించి మిగతా రోజులలో జనవరి 6 వరకు అభయ హస్తం కింద ఆరు గ్యారెంటీ పథకాలకు సంబందించి ధరఖాస్తుల స్వీకరణ ఉంటుందని తెలిపారు. ప్రతి వంద మందికి ఒక కౌంటర్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ప్రజా పాలన ధరఖాస్తు ఫారంలో మహాలక్ష్మి, రైతు భరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు,చేయూత పథకాల వివరాలు ఉన్నాయని, వాటిని నింపి ఆయా సంబందిత గ్రామసభ, వార్డు సభలలో అందజేయాలని తెలిపారు.



# ప్రజాపాలన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి

## మున్సిపల్ చైర్‌పర్సన్ తీపిరెడ్డి సావిత్రిమేఘారెడ్డి

**మోత్కూరు, ప్రభాతవార్త :**

ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని మోత్కూరు మున్సిపాలిటీ చైర్‌పర్సన్ తీపిరెడ్డి సావిత్రిమేఘారెడ్డి అన్నారు. గురువారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమాన్ని మున్సిపల్ కమీషనర్ సీ.శ్రీకాంత్‌తో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. ప్రజా పాలన కార్యక్రమం ఈ నెల 28వ తేదీ నుండి జనవరి 06.01.2024 వరకు (ప్రభుత్వ సెలవు దినాలను మినహాయించి) ప్రతి రోజు ఉదయం 8 గంటల నుండి 12 గంటల వరకు, మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ధరఖాస్తులు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా సాయంత్రం నాలుగు గంటల 792 అప్లికేషన్‌లు రావడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా ప్రజలు ఇటనఇట అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీవో మాన్యనాయక్, వార్డు కౌన్సిల్ సభ్యులు, విద్యుత్ సిబ్బంది, వైద్యసిబ్బంది, అంగన్‌వాడీ సిబ్బంది మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



# మల్లాపురంకు చేరిన అయోధ్య రాముడి అక్షింతలు

**యాదగిరిగుట్ట ప్రభాతవార్త:**

యాదగిరిగుట్ట మండలం మల్లాపురం గ్రామంలోకి అయోధ్య శ్రీరామ జన్మభూమి నుంచి వచ్చిన స్వర్ణ అక్షింతలు గ్రామంలోని శ్రీ కనకదుర్గ దేవాలయం నుండి శివాలయం వరకు శ్రీ సీతారామచంద్ర పల్లకి ఊరేగింపులో శ్రీరా భక్త భజన మండలి, అయ్యప్ప స్వాములు, భక్తజనులు పాల్గొని అత్యంత వైభవంగా ఊరేగింపు చేస్తూ జై శ్రీరామ్ జైజై శ్రీరామ్ అంటూ భజనలు చేస్తూ ఆ శ్రీరామ చంద్ర స్వామివారిని వేడుకున్నారు.



## మొదలైన ప్రజా పాలన సదస్సులు

*బీబీనగర్, డిసెంబర్, 28 ప్రభాతవార్త*



బీబీనగర్ మండలంలోని మహదేవరపురం, జమీలాపేట, అన్నంపట్ల, ఎర్రబెట్టుతండా గ్రామాల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెటిటన ఆరు గ్యారంటీ పథకాల అమలుపై గురువారం గ్రామ సభలను నిర్వహించి లబ్ధిదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. గురువారం నుంచి మొదలైన గ్రామ సభలు జనవరి 6వ తేదీ వరకు గ్రామలా వారిగా నిర్వహించడం జరుగుతంఉదని ఎంపిటిఓ శ్రీవాణి, తహశీల్దార్ శ్రీధర్‌లు తెలిపారు. గురువారం జరిగిన ప్రజా పాలన సదస్సులను ఎంపిపి యర్కల సుధాకర్‌గౌడ్ సందర్శించి పరిశీలించారు. ధరకాస్తుల ఫారంలో మహాలక్ష్మీ రైతు బరోసా, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇల్లు, చేయూత పథకాల వివరాలు ఉన్నాయి. ప్రతి పథకానికి వేర్వేరుగా దరఖాస్తులు చేసుకోవాల్సిన అవసరం లేకుండా ఒకే ఫారంలో అన్ని పథకాలను చేర్చి లబ్దిదారులను స్వీకరించారు. దరఖాస్తు ఫారంతో పాటు పాస్‌ఫోటో, ఆదార్, రేషన్ కార్డుల జీరాక్స్ పత్రాలను జత చేయాలని అధికారులు సూచించారు. ఈ ధరఖాస్తు ఫారాలను ఇంటింటికి చేరవేసిన తర్వాత గ్రామ సభల్లో లబ్దిదారుకలు రశీదు ఇవ్వాలన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

*బీబీనగర్, డిసెంబర్, 28 ప్రభాతవార్త*



కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సదంర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు సుర్కంటి సత్తిరెడ్డి ఆధ్వర్యంలో జెండాను ఎగురవేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెంగాణలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చిన కార్యకర్తలకు ధన్య వాదాలు తెలిపారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో సైతం ఇదే తరహాలో ఫలితాలు వచ్చేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు పోటోళ్ల శ్యామ్‌గౌడ్, ఎంపిటిసి గోళి నరేందర్‌రెడ్డి, సింగిల్‌విండో వైస్ చైర్మన్ గడ్డం బాలక్రిష్ణగౌడ్, గూడూరు నర్పంచు గడ్డం బాల్‌రెడ్డి, పంజాల పెంటయ్య, చెరుకు అచ్చయ్య, పంజాల వెంకటేశం, బండారి ఆగమయ్య, ఎర్ర మనోహర్,తాళ్ల శ్రీనివాస్, టంటం రఘు, సామల వేణు, బద్దం వాసుదేవరెడ్డి, రాళ్లబండి మహేష్, బింగి శ్రీనివాస్, మక్తాల శ్రీశైలం తదితరులున్నారు.

## అభయహస్తం దరఖాస్తుల స్వీకరణ

*చిట్యాల రూరల్, డిసెంబర్ 28, ప్రభాతవార్త:*

చిట్యాల మండలంలోని ఎలికట్టె, బొంగోనిచెర్వు, ఆరెగూడెం గ్రామాలలో అభయహస్తం పథకాలకు అర్హులైన లబ్దిదారుల నుండి దరఖాస్తులను గురువారం ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమాలలో అధికారులు స్వీకరించారు. ఆయా గ్రామాలలో జరిగిన కార్యక్రమాలలో ఎంపిడివో బి.లాజర్, తహశీల్దార్ జి.దశరథ, మండల ప్రత్యేకాధికారి ఖాజా వజీం అలీ, జెడ్పిటిసి సుంకరి ధనమ్మ యాదగిరిగౌడ్, ఎంపిపి కొలను సునీత వెంకటేష్‌గౌడ్, సర్పంచులు ఉయ్యాల సత్తయ్య గౌడ్, సామిడి మోహన్‌రెడ్డి, అరూరి లాలమ్మ స్వామి, పంచాయతీ కార్యదర్శి గోలి మల్లేష్, నాయకులు ముద్దసాని రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## బీసీ కులగణన చేపట్టిన తరువాతనే పంచాయితీ ఎన్నికలు నిర్వహించాలి

*మర్రిగూడ, డిసెంబర్ 28 ప్రభాతవార్త*

బీసీ కులగణన చేపట్టిన తరువాతనే గ్రామపంచాయితీ ఎన్నికలు నిర్వహించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ మేనిఫెస్టోలో బిసిల రిజర్వేషన్ 42 శాతానికి పెంచుతామని చెప్పిన హామీని అమలు కోసం కార్యాచరణ రూపొందించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ విషయంపై సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి చర్చించినట్లు ఆయన తెలిపారు. అందుకు సానుకూలంగా సీఎం స్పందించినట్లు కూడా తెలిపారు. 60 శాతం బిసిలు ఉన్నప్పటికీ సంస్థాగత ఎన్నికలలో 20 శాతం పడిపోవడం రాష్ట్ర ప్రభుత్వం గమనించాలని ఆయన కోరారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బిసిల వద్ద డబ్బులు లేవని మోసం చేశారని అందు కోసం బిసి రిజర్వేషన్ల పెంపుకై కులగణన చేపట్టడం ఏకైక మార్గమన్నారు. చట్టబద్దత, రాజ్యాంగబద్దత, న్యాయస్థానంలో నిలబడాలంటే బిసిల కోటాను న్యాయస్థానంలో చూపించాలని తెలిపారు. ఎన్నికలకు ముందు వరంగల్ సభలో రాహుల్ గాంధీ ఇచ్చిన డిక్లరేషన్‌ను పూర్తి స్థాయిలో చేపట్టి న్యాయం చేకూర్చాలని



ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బూడిద మల్లిఖార్జున్, బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పానగంటి విజయ్‌కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు కుక్కడపు ముత్యాలు గౌడ్, సీనియర్ నాయకులు కందుల అనిల్, పగడాల లింగయ్య, కొల్కులపల్లి యాదయ్య, వెంకటేష్‌గౌడ్, భాస్కర్‌గౌడ్, లింగంగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## తిప్పర్తి మండల కేంద్రంలో ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





*తిప్పర్తి, డిసెంబర్ 28, ప్రబాతవార్త:*

తిప్పర్తి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా తిప్పర్తి ఎంపిపి విజయలక్ష్మి, డిసిసిబి జిల్లా డైరక్టర్ పాశం సంపత్ రెడ్డి, డిసిసి అధికార ప్రతినిధి పాశం నరేష్‌రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు చింతకుంట్ల రవీందర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు జూకురి రమేష్, తిప్పర్తి మండల యువజన కాంగ్రెస్ బద్దం సుధీర్, తిప్పర్తి ఎంపిటిసి పల్లె ఎల్లయ్య, పాదూరి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడారు. భారతదేశానికి స్వాతంత్ర్య తెచ్చింది కాంగ్రెస్ పార్టీ నవభారత నిర్మాణాన్ని చేపట్టింది కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రాన్ని ప్రసాదించింది కాంగ్రెస్ పార్టీ అని గుర్తు చేశారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన గ్యారెంటీల పథకం అమలులో భాగంగా ఈరోజు నుండి ప్రజాపాలన కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను కచ్చితంగా అమలు చేసి అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అందించేందుకు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కృషి చేస్తున్నది. తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ నియంత పాలనకు అంతం పలికిన విధంగానే రానున్న పార్లమెంట్ ఎన్నికలలో అధికార మతతత్వ బిజెపి పాలనకు చరమగీతం పాడేందుకు, ప్రతి కాంగ్రెస్ కార్యకర్త నిరంతరం కృషి చేయాలని అన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచులు దొంతినేని సౌజన్య, నాగమణి అంబేద్కర్, రొట్టెల రమేష్,మాజీ సర్పంచులు జాకటిమోష, పేరం వెంకన్న, మాజీ ఎంపిటిసి కిన్నెర అంజి, వార్డు మెంబర్‌లు వంగూరి గిరి, సోమరాజు, జాకటి భాస్కర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదిమూలం ప్రశాంత్, దొంతినేని నాగేశ్వర్‌రావు తెలంగాణ గౌడ సంఘం అధ్యక్షులు తండు సతీష్‌గౌడ్, బద్దం సైదులు, చింతకుంట్ల నాగరాజు, లక్ష్మణ్ నేదునూరి గోపి, గోలి జగన్‌రెడ్డి, లవిశెట్టి లక్ష్మణ్, మహ్మద్ జావేద్, గుండు శ్రీనివాస్, విజయ్, నాగరాజు, శివకృష్ణ, మహేష్, వంగూరి కిరణ్, పల్లె నాగయ్య, పల్లె జానయ్య, నామా చక్రవర్తి, మాతంగి శోభన్, ఏపూరి ఆనందు, గోనె కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## నందికొండ మున్సిపాలిటీలో అభయ హస్తం పథకాలకు దరఖాస్తులు స్వీరణకు శ్రీకారం

*నాగార్జునసాగర్, డిసెంబర్ 28, ప్రభాతవార్త:*



నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీలో అభయహస్తం పథకాలకు గాను కాలనీవాసుల నుండి దరఖాస్తులను సేకరించే ప్రక్రియను మున్సిపల్ కమీషనర్ ప్రభాకర్‌రెడ్డి, ఎస్ఐ సంపత్‌గౌడ్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. 1వ వార్డు, 2వవార్డు కాలనీవాసుల నుండి దరఖాస్తుల ప్రక్రియను మొదలు పెట్టారు. 12వ వార్డులలో తేదిల వారిగా డిసెంబర్ 28వ తేది నుండి జనవరి 6వతేది వరకు ఈ దరఖాస్తులు స్వీకరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని అందరూ సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రారంభమైన ప్రజాపాలన

*కోదాడ రూరల్, డిసెంబర్ 28 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం తాము ఇచ్చిన హామీలను అమలుపరిచే దిశగా అర్హులైన లబ్దిదారుల నుండి ధరఖాసులను స్వీకరించే ప్రజాపాలన కార్యక్రమం గురువారం ప్రారంభమైంది. మండలం లోని నాలుగు గ్రామపంచాయితీల్లో తహసీల్దార్, ఎంపిడివోల ఆధ్వర్యం లో ధరఖాస్తులను స్వీకరించే కార్యమ్రం ప్రారంభమైంది. మండల పరిది లోని మంగలితండా, అల్వాలపురం, గ్రామాల్లో తహసీల్దార్ ఆధ్వర్యంలో రామలక్ష్మీపురం, అడ్లూరు గ్రామాల్లో ఎంపిడివో ఆధ్వర్యంలో ప్రజల నుండి ధరఖాస్తులను స్వీకరించారు. గ్రామపంచాయితీ కార్యాలయాల వద్ద టెంట్లను, బారికేడ్‌లను ఏర్పాటు చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సౌకర్యాలను కల్పించారు. ఒక్కొక్క గ్రామపంచాయితీ కేంద్రంలో మూడు, నాలుగు కౌంటర్లను ఏర్పాటు చేసి ధరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమాల్లో ప్రత్యేక అధికారులు దయానందరాణి, ఏడీఏ వాసు, తహసీల్దార్ సాయిగౌడ, ఎంపిడివో విజయశ్రీ, కార్యదర్శులు పాల్గొన్నారు.



# ప్రజల వద్దకే ప్రజాపాలన,దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం

## మిర్యాలగూడ ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి

*మిర్యాలగూడ రూరల్, డిసెంబర్ 28 ప్రభాతవార్త*

ప్రజా సమస్యల పరిష్కారం కొరకు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమం గురువారం మిర్యాలగూడ మండలంలోని తక్కెళ్లపాడ్‌తండా, కొత్తపేట, జాలుబాయితండా, రుద్రారం, కుంట తండాలలో ప్రారంభమైంది. మిర్యాలగూడ ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని 46 గ్రామపంచాయతీలలో ఈనెల 28 నుండి జనవరి 6 వరకు నిర్వహిస్తున్న ప్రజాపాలన కార్యక్రమంలో అర్హులైన లబ్దిదారుల నుండి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధామ్యాలైన మహాలక్ష్మి, గృహజ్యోతి, చేయూత, రైతుభరోసా, ఇందిరమ్మఇండ్ల కార్యక్రమాలతో ప్రభుత్వం అమలు చేస్తున్న అభయహస్తం పథకంలో అయా గ్రామాల నుండి టీమ్ అధికారులు 393 దరఖాస్తులు స్వీకరించినట్లు అమె తెలిపారు. గ్రామసభల ద్వారా స్వీకరించే దరఖాస్తుల ఫారాలను లబ్దిదారులకు ప్రభుత్వమే ఉచితంగా అందిస్తుందని, దరఖాస్తుతో పాటు దరఖాస్తుదారు పాస్‌ఫోటో, అవసరమైన ద్రువపత్రాలను అందజేయాలన్నారు. రేషన్‌కార్డు కొరకు దరఖాస్తు చేసుకునే లబ్దిదారులు ప్రత్యేకంగా అందజేయాలన్నారు. షెడ్యూల్ ప్రకారం అయా గ్రామాల్లో గ్రామసభలు ముగిసినప్పటికీ లబ్దిదారులందరూ అందోళణ చెందకుండా వచ్చే నెల 6లోగా సంబంధిత పంచాయతీ కార్యదర్శులకు దరఖాస్తులు సమర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ సిఐ ముత్తినేని సత్యనారాయణ, స్పెషల్ అఫీసర్ జూలకంటి వెంకట్‌రెడ్డి, ఎస్ఐ నర్సింహులుగౌడ్, ఎంపిటిసి అవుల రజితదేవేందర్‌రెడ్డి, మండల విద్యుత్ ఎఇ అమర్‌సింగ్‌నాయక్, అర్‌డబ్ల్యుఎస్ ఎఇలు మౌనిక, ఉమాదేవి, సర్పంచులు బచ్చు లక్ష్మిదేవమ్మసాయన్న, బొడ్డు మల్లయ్యయాదవ్, మెడికల్ అఫీసర్ మోహినోద్దీన్, పంచాయతీ కార్యదర్శులు మాతంగి నవీన్‌కుమార్, బంటు సైదులు, సృజన, ప్రశాంత్, సురేష్, అంగన్‌వాడీ టీచర్లు, అశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.




## విష్ణు కుటుంబాన్ని పరామర్శించిన పలువురు ప్రముఖుల

*మిర్యాలగూడ క్రైం,డిసెంబర్ 28 ప్రభాతవార్త*

కుటుంబ సభ్యులు, అభిమానుల అశ్రునయాల మధ్య గురువారం మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ కుర్రా కోటేశ్వర్‌రావు(విష్ణు) అంత్యక్రియలు ముగిశాయి. మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి విష్ణు మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించగా మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు, అయన కుమారులు నల్లమోతు చైతన్య, సిద్ధార్థలు పాడేమోశారు. బంగారుగడ్డలోని అయన నివాసం నుండి బాపూజీనగర్ వైకుంఠదామం వరకు అంతిమయాత్ర కొనసాగింది. కడసారి తమ అభిమాన నాయకుడిని చూసేందుకు బిఆర్‌ఎస్ అభిమానులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. బాపూజీనగర్, బంగారుగడ్డ కాలనీలకు చెందిన వందలాది మంది ప్రజలు, అభిమానులు అంత్యక్రియల ర్యాలీలో పాల్గొనగా బాపూజీనగర్ స్మశానవాటికలో అంత్యక్రియలు పూర్తి చేశారు. దారి పొడవునా అభిమానాలు భాణాసంచా కాలుస్తూ, పూజలుర చల్లుతూ విష్ణుకు కన్నీటీ వీడ్కోలు పలికారు. జోహార్ విష్ణు అన్నా అంటూ నినాదాలు చేశారు. అదే విధంగా మిర్యాలగూడ ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి విష్ణు మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తిరునగరు భార్గవ్, నాయకులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, వింజం శ్రీధర్, సర్పంచులు పాశం నర్సింహ్మారెడ్డి, చౌగాని బిక్షంగౌడ్, బారెడ్డి అశోక్‌రెడ్డి, బిఅర్‌ఎస్ పట్టణ కార్మికశాఖ అధ్యక్షులు అయిల వెంకన్నగౌడ్, నాయకులు పిన్నబోయిన శ్రీనివాస్‌యాదవ్, సుంకరబోయిన అజయ్‌యాదవ్, మంగ్యానాయక్, పునాటి లక్ష్మినారాయణ, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## ఆరు గ్యారంటీ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

*మాడ్గులపల్లి, డిసెంబర్ 28 ప్రభాతవార్త:*




ప్రభుత్వ పాలన ప్రజల వద్దకు తెవాలనే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన అభయహస్తం ఆరు గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణకు ప్రభుత్వ యంత్రాంగం మీ వద్దకు తరలివచ్చిందని మాడ్గులపల్లి జడ్పీటిసి పుల్లెంల సైదులు అన్నారు. గురువారం మండలంలోని అభంగాపురం గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన అభయహస్తం గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ గ్రామసభలో ఆయన పాల్గొని మాట్లాడుతూ డిసెంబర్ 28 నుండి జనవరి 6 వరకు నిరంతరరాయంగా ప్రజా పాలన అభయహస్తం గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు గడ్డం వేణుగోపాల్‌రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి భిక్షపతి, మండల తహాశీల్దార్ షేక్ జమీరోద్దిన్, గ్రామపంచాయతీ సర్పంచ్ రామచంద్రమ్మ, పుల్లెంల నర్సింహ, బట్టు మాదవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు

### ఎంపిపి పుట్టల సునీతకృపయ్య

*వేములపల్లి, డిసెంబర్ 28 ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలని లక్ష్యంతో ప్రజా పాలన పేరుతో రాష్ట్ర ప్రభుత్వం ప్రజల వద్దకు పాలనను తెచ్చిందని వేములపల్లి ఎంపిపి పుట్టల సునీతకృపయ్య అన్నారు. గురువారం మండలంలోని అన్నపురెడ్డిగూడెంలో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమాన్ని స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలు అమలు చేసే లక్ష్యంతో ప్రజా పాలన కార్యక్రమంలో దరఖాస్తులను స్వీకరిస్తుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. తహాశీల్దార్ శ్రీనివాస్‌శర్మ, ఎంపిఓ సంగీత, పంచాయతీ కార్యదర్శి రామయ్యతో పాటు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ అవిర్భావ దినోత్సవ వేడుకలు

*మిర్యాలగూడ, డిసెంబర్ 28 ప్రభాతవార్త*



కాంగ్రెస్ పార్టీ 139 అవిర్భావ దినోత్సవ వేడుకలు గురువారం మిర్యాలగూడలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ కార్యాలయం రాజీవ్‌భవన్‌లో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కేతావత్ శంకర్‌నాయక్ జెండా అవిష్కరించారు. అనంతరం అయన మాట్లాడుతూ పార్టీ అవిర్భావ నుండి బడుగు బలహీనవర్గాల సంక్షేమం కోసం ఎనలేని కృషి చేసిందన్నారు. దేశ అభివృద్ధికి ఎన్నో సంక్షేమ పథకాలు తెచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనన్నారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు చిరుమర్రి కృష్ణయ్య, ఇనాయత్‌ఖాన్‌లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పగిడి రామలింగయ్యయాదవ్, దీరావత్ స్కైలాబ్‌నాయక్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గాయం ఉపేందర్‌రెడ్డి, మిర్యాలగూడ, దామరచర్ల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులుమాదిగ, పొదిల శ్రీనివాస్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ముదిరెడ్డి నర్సిరెడ్డి, చిలుకూరి బాలు, మెరుగు శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు అజారుద్దీన్, ఉపాధ్యక్షులు ఇమ్రాన్, మహిళా కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షురాలు ఇంజమూరి లలిత, మైనార్టీసెల్ జిల్లా అద్యక్షులు సలీం, ఎన్‌ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు అరీఫ్, నాయకులు నక్కా నగేష్, విష్ణు, అబ్దుల్లా, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## మోత్కూరు మున్సిపాలిటీలో ఘనంగా కాంగ్రెస్ ఆవిర్భావ వేడుకలు


*మోత్కూరు, ప్రభాతవార్త :*



మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని ఇందిరానగర్ కాలనీలో గురువారం జాతీయ కాంగ్రెస్ పార్టీ 138వ ఆవిర్భావ వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా ఇంద్రానగర్ గ్రామశాఖ అధ్యక్షుడు గడ్డం నరసయ్య జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వంగాల సత్యనారాయణ, మోత్కూరు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుండగోని రామచంద్రు, ఇంద్రనగర్ గ్రామశాఖ ఉపాధ్యక్షులు కందుకూరి రమేష్, ప్రధాన కార్యదర్శి చిప్పలపల్లి గోవర్ధన్, కార్యదర్శి కందుకూరి వినోద్, కోశాధికారి మల్లెపాక నరేష్, మండల నాయకులు గడ్డం లక్ష్మయ్య, జంగ నాగయ్య, బద్ధం నాగార్జునరెడ్డి, కందుకూరి మురళి, జంగ సైదులు, గడ్డం రమేష్, చిప్పలపల్లి రమేష్, వంగాల రాములు, కందుకూరి భిక్షమయ్య, జిట్ట రాములు, జంగ సురేష్, వంగాల ముత్తయ్య, జిట్ట మల్లేష్, బుషిపాక సతీష్, జంగ శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ 139వ ఆవిర్భావ వేడుకలు

*మోత్కూరు, ప్రభాతవార్త :*



మోత్కూరు మున్సిపాలిటీ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాం గ్రెస్ పార్టీ 139వ ఆవిర్భావ వేడు కలు గురువారం ఘనంగా జరి గాయి. ఈ సందర్భంగా నాయ కు లు కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవి ష్కరి ంచారు. ఈ కార్యక్రమంలో మం డల, పట్టణ అధ్యక్షులు వంగాల సత్యనారాయణ, గుండగోని రా మచ ంద్రుగౌడ్, కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించగా నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాలు, నాయకులు పాల్గొన్నారు.

# వినతిపత్రం అందజేత

నూతనకల్, డిసెంబర్ 28, (ప్రభాతవార్త):



మండల పరిధిలోని కొన్ని గ్రామాలను కలుపుతూ మక్తకొత్తగూడెం మిడతనపల్లి గ్రామాల మీదుగా బస్సు సౌకర్యం కల్పించాలని జిల్లా కాంగ్రెస్ నాయకులు బద్దం ప్రవీణ్ రెడ్డి ఖమ్మం బస్ డిపో మేనేజర్ శ్రీనివాస్ కి గురువారం కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆ గ్రామాల మీదుగా బస్సు సౌకర్యం లేనందున ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని వెంటనే బస్సును కల్పించాలని వారు కోరారు.

## ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**-తహశీల్దార్ యాదగిరిరెడ్డి, ఎంపిడిఓ భీమ్‌సింగ్‌నాయక్**

తుంగతుర్తి, డిసెంబరు 28 (ప్రభాతవార్త):

ప్రజా పాలన కార్యక్రమంలో ప్రభుత్వం ఆరు గ్యారంటీలను ప్రవేశపెట్టిందని ఈ అవకాశాని పేద ప్రజలు సద్వినియోగం చేసుకోని అభివృద్ధిలోకి రావాలని తహశీల్దార్ యాదగిరిరెడ్డి, ఎంపిడిఓ భీమ్‌సింగ్ నాయకులు అన్నారు. గురువారం మండల పరిధిలోని దేవునిగుట్టతండా పాపనిబావితండా, సింగారం తండా, కాశీతండాలో సంబందిత సిబ్బంది ఆరుగా ్యరంటీల దరఖాస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారంటీల పథకాన్ని ప్రవేశపెట్టారు. దీనిలో భాగంగా 28 నుండి జనవరి 6 వరకు ప్రజలు దరఖాస్తును పూర్తి చేసి గ్రామపంచాయతీ కార్యదర్శులకు అందజేయాలని తెలిపారు. ప్రతీ గ్రామపంచాయతీని ప్రత్యేక అధికారులు పర్యవేక్షణ చేయనున్నట్లు తెలిపారు. ప్రతి గ్రామపంచాయతీ 2నుంచి 5 వరకు కౌంటర్లు ఏర్పాటు చేసి దరఖాస్తులను పూర్తి చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి దశరథ, సముద్రాల సూరి, యాదగిరి, కార్యదర్శి జ్యోతి, సృజన, సర్పంచ్ వీరోజి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

పెద్దవూర, డిసెంబర్ 28 (ప్రభాతవార్త):



పెద్దవూర మండల కేంద్రంలో 138వ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గురువారం కేక్‌కట్ చేసిన అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పబ్బు యాదగిరిగౌడ్, పట్టణాధ్యక్షులు కిలారి మురళీయాదవ్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి అయితగోని సతీష్‌గౌడ్, పూరే వెంకన్న, బొడ్డు వెంకట్, వడ్డపల్లి నర్సిరెడ్డి, నడ్డి లక్ష్మయ్య, కోట అంజి, పాకాల అంజయ్య, శేఖర్, చిన్న, రఘు, అంజి రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారంటీ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

పెద్దవూర, డిసెంబర్ 28 (ప్రభాతవార్త):

ఆరు గ్యారంటీ పథకాలను ప్రజలు సద్వినియోగం చేస ుకోవాలని బ్లాక్ కాంగ్రెస్ అద ్యక్షు లు



తుమ ్మలపల్లి చంద్ దశేఖర్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వం ప్రతి ష్ఠాత్మకంగా చేపట్టిన కాంగ్రెస్ ఆరు గ్యారంటీ కార్డులను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేస ుకోవా లని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ విజ య కుమారి, ఏఈఓ దాసయ్య, కా ంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది.

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

మోతె, డిసెంబర్ 28, (ప్రభాతవార్త):



కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కీసర సంతోష్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ 139 వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని హుస్సేన్ బాద్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని, తల్లి సోనియమ్మ ప్రకటించిన ఆరు గ్యారెంటీలలో ఇప్పటికే మహాలక్ష్మీ పతకం ద్వారా మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం, ఆరోగ్యశ్రీ పథకం ద్వారా 10 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందన్నారు. నేటి నుంచి జనవరి 6 వరకు గ్రామాల్లో ప్రజల వద్దకే ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహించి అభయ హస్తం దరఖాస్తుల స్వీకరణ చేపట్టడం జరుగుతుందని తెలిపారు.

## సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

మోతె, డిసెంబర్ 28, (ప్రభాతవార్త):



మండల పరిధిలోని కర్కాయల గూడెం గ్రామంలో నీటిపారుదల పౌరసరఫరాల మంత్రి వర్యులు ఎక్స్ ఎంపీ ఉత్తమ్ కుమార్‌రెడ్డి నిధుల నుండి కర్కాయల గూడెం గ్రామంలో 4 లక్షల వ్యయంతో సీసీ రోడ్ పనులను గురువారం ప్రారంభించారు. ఎంపీ నిదులు మంజూరు చేయడంతో పనులు ప్రారంభించినట్లు గ్రామశాఖ అధ్యక్షులు కొండూరు సత్యం, మండల యువజన నాయకులు అజిత్‌రెడ్డి తెలిపారు. ఉత్తమ్ కుమార్‌రెడ్డి సీసీ రోడ్డుకు నాలుగు లక్షల నిదులు మంజూరు చేయడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## దూపహాడ్ గ్రామంలో ఘనంగా అయ్యప్పస్వామి మహాపడిపూజ

పెన్‌పహాడ్, డిసెంబర్ 28, (ప్రభాతవార్త):



మండల పరిధిలోని దూపహాడ్ గ్రామంలో బుధవారం రాత్రి శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన అయ్యప్పస్వామి మహా పడిపూజ వివిధ గ్రామాల నుండి విచ్చేసిన అయ్యప్ప స్వామి వల్లా శ్రీనివాస్ చేతుల మీదుగా 18 మెట్ల మహా పూజ నిర్వహించగా మెట్టుమెట్టుకు అయ్యప్ప స్వామి నామస్మరణతో, కీర్తనలతో పూజా కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించగా అయ్యప్ప నామస్మరణతో గ్రామ మార్మోంది. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సూర్యాపేట వార్త

## ప్రభుత్వ పథకాలను ఉపయోగించుకోవాలి

**-తహసిల్దార్ జ్యోతి**

మేళ్లచెరువు డిసెంబర్ 28 (ప్రభాతవార్త)



మండలంలోని రామాంజనేయతండాలో గురువారం జరిగిన ప్రజాపాలన ప్రారంభ గ్రామసభలలో తహసిల్దార్ జ్యోతి మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను, ఆరు గ్యారంటీ పథకాలను అరు ్హలంతా సక్రమంగా ఉపయో గించుకోవాలని కోరారు. ప్రజాపాలన, దరఖాస్తుల స్వీకరణ గురించి వివరించారు. ఈ సభలలో ససర్పంచ్ బదావత్ పోరి, ఆర్డీఓ జగదీశ ్వర్‌రెడ్డి, ఎస్ఐ సురేష్‌యాదవ్, మండల రెవిన్యూ ఇన్స్‌పెక్టర్ గార్లపాటి వాసుదేవరావు, పెద్ది శ్రీనివాస్‌గౌడ్, ఆర్.వెంకటే శ్వరరెడ్డి, డాక్టర్ వేణుగో పాల్, శ్రీనివాస్, సందీప్‌రెడ్డి, వెంకన్న, చక్కెర రాజశేఖర్‌రెడ్డితోపాటు అన్నిశాఖల ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, తండా ప్రజలంతా పాల్గొ న్నారు.

## ఘనంగా కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

త్రిపురారం, 28డిసెంబర్, (ప్రభాతవార్త):



కాంగ్రెస్ 139వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా గురువారం మండల కేంద్రంలో పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు అనుముల వెంకటరెడ్డి పార్టీ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పార్టీ మండల శాఖ అధ్యక్షులు ముడిమాళ్ల బుచ్చిరెడ్డి మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య సమపార్జనతోపాటు సుదీర్ఘకాలం సుస్థిరమైన, లౌకికవాద ప్రజాతంత్ర, ప్రజాస్వామ్యపాలనను అందించిన కాంగ్రెస్ పార్టీ దేశానికి దిశానిర్దేశం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పిబి శ్రీని వాస్, జానయ్య, కసిరెడ్డి నరేష్, చిలుముల శ్రీను, పిబి రవి, అనుముల నర్సిరెడ్డి, అనంతరెడ్డి, బాలకృష్ణ, తదితరులు ఉన్నారు.

## ప్రజాపాలన అభయహస్తం ధరఖాస్తుల స్వీకరణ

మోతె, డిసెంబర్ 28, (ప్రభాతవార్త):



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన అభయహస్తం ధర ఖాస్తు స్వీకరణ గురువారం మండల పరిధిలోని బల్లుతండా, బోడబం డ్లగూడెం, అప్పన్న గూడెం, కర్కాయల గూడెం గ్రామాల్లో అధికారులు ప్రార ంభి ంచారు. ఈరోజు నుండి జన వరి 6 వరకు దరఖాస్తులు స్వీ కరి ంచ డం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు, పంచాయితీ కార్యదర్శులు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, విఓఏలు, అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ పాలన ప్రారంభం అయ్యింది

## -ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి




వలిగొండ, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్రంలో పేదల అభివృద్ధి పాలన ఇందిరమ్మ పాలన ప్రారంభం అయ్యిందని భువనగిరి శాసనసభ్యుడు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభం అయ్యే ప్రజాపాలన కార్యక్రమం గురువారం మండలంలోని నాతాళ్ళగూడెం గ్రామంలో నిర్వహింఏ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రజల నుండి ధరఖాస్తులను స్వీకరించి అధికారులకు అందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ .. కాంగ్రెస్ ప్రభుత్వ ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారెంటీలను ప్రభుత్వం ఏర్పడిన ఒక్క నెల రోజులలోపే 5 గ్యారెంటీలకు శ్రీకారం చుట్టి ప్రారంభించడం జరిగిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షపాతి అని, నిరంతరం ప్రజల సంక్షేమం కోసం పాటుపడుతుందని అన్నారు. అభయహస్తం ప్రజాపాలనలో ఇంటి వద్దకే అధికారులు వచ్చి వివరాలు సేకరించి పథకాలు అందేలా చూస్తారని అన్నారు. మహాలక్ష్మి పథఖంలో ఉచిత బస్సు ప్రయాణం, ప్రతి నెల రూ.2500ల ఆర్థిక సహాయం, రూ.500లకే గ్యాస్ సిలిండర్, రైతు భరోసా పథకం రైతులకు ప్రతి ఏటా ఎకరాకు రూ.15వేలతో ఇందిరమ్మ ఇండ్లు నిరుపేదలకు రూ.5లక్షలు వరకు ఉచిత కరెంటు పథకాలకు శ్రీకారం చుట్టి ప్రారంభించడం జరుగుతుందని, ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని పొందేలా చూస్తానిన అన్నారు. తొందరపడకుండా ఉండి అధికారులకు సహకరించాలని అన్నారు. అనంతరం మండలంలో సంగెం గ్రామంలో ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్‌లు ఉలిపె మల్లేశం, కీసరి రాంరెడ్డి, అడిషనల్ కలెక్టర్ భాస్కర్‌రావు, భువనగిరి నియోజకవర్గ ప్రోగ్రాం ఇంచార్జ్ డీఆర్‌డీవో నాగిరెడ్డి, మండల ఇంచార్జ్ శేఖర్‌రెడ్డి, ఎమ్మార్వో శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీవో లెంకల గీతారెడ్డి, ఎంపీవో కేదారేశ్వర్, ఎంపీపీ నూతి రమేష్‌రాజ్, జడ్పీటీసీ వాకిటి పద్మ అనంతరెడ్డి, మండల, పట్టణ పార్టీ అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి, కంకల కిష్టయ్య తుమ్మల యుగేందర్‌రెడ్డి, గరిసె రవి, పబ్బు ఉపేందర్‌బోస్, వెలుసం బాలరాజు, మెడె ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కాంగ్రెస్ పార్టీ 139వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి మండల కేంద్రంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుడిపాటి మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ 139వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారతదేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన పార్టీ కాంగ్రెస్, తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన పార్టీ కాంగ్రెస్, పెదలకు బడుగు బలహీనవర్గాలకు, రైతాంగానికి ఐటి పరిశ్రమలు, అన్ని వర్గాలకు ఎంతో మేలు చేసిన పార్టీ ఒక్క భారతదేశం కాకుండా పార్టీ సిద్ధాంతాలను ఇతర దేశాలు కూడా మన పార్టీపైన భారత రాజ్యాంగం పైన ఎంతో గౌరవం మహోన్నత స్థానం ఏర్పాటు చేసిందని కాంగ్రెస్ పార్టీ చెప్పకతప్పదని, గ్రామస్థాయి నుంచి మొదలు కొని ప్రధానమంత్రి రాష్ట్ర పతి వరకు కూడా అన్ని కులాలు, అన్ని మతాలను ఆదరించిన పార్టీ అంటే అది కాంగ్రెస్ పార్టీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ధనావత్ శంకర్ నాయక్, తుర్కపల్లి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, ఎంపీటీసీ వనజ హన్మంత్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి కొమ్మిరి శెట్టి నర్సిములు, మండల మహిళా శాఖ అధ్యక్షురాలు చేతన్య రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు బొంత రాములు, భూక్యా రాజారామ్ నాయక్, టౌన్ అధ్యక్షులు మహిపాల్ రెడ్డి, మండల బీసీ సెల్ అధ్యక్షులు రామగోని వెంకటేషన గౌడ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు రఘు, తిర్మలాపూర్ ఉపసర్పంచ్ వెంకటేష్, ఆలేరు ఎన్ఎస్‌యుఐ అధ్యక్షులు నిఖిల్ గౌడ్, బీసీ సెల్ జిల్లా కార్యదర్శి పవన్, జిల్లా యూత్ కాంగ్రెస్ కార్యదర్శి బానోతన వినోద్ నాయక్, పసుల సత్యనారాయణ, మండల నాయకులు జింకల ఎల్లేష్ యాదవ్, సురేందర్ నాయక్, సురేష్ నాయక్, సెటయ్య, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వల్లపు రమేష్, గ్రామ శాఖ అధ్యక్షులు బానోత్ శ్రీను, నరేష్ వెంకటేష్, బాబు, నారం రెడ్డి, నాయకులు శ్రీకాంత్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# రెండు గ్రామాలలో 192 దరఖాస్తుల స్వీకరణ

రాజాపేట ప్రభాతవార్త:




రాజాపేట మండలం మల్లగూడెం, లక్ష్మాక్కపల్లి గ్రామాలలో గురువారం ప్రజాపాలన అభయ హస్తం గ్యారంటీ దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి పద్మావతి, ఎంపీపీ గోపగాని బాలమణి, మార్కెట్ కమిటీ చైర్మన్ మోత్కుపల్లి జ్యోతి, సర్పంచ్ గొడుగు రాజులు, ఇంజ లక్ష్మిలు, ఎంపీటీసీ స్వరూప, తహసిల్దార్ దామోదర్, ఎంపీఓ దినకర్, ఎఓ మాధవి, పిఆర్ఎఈ పూర్ణచందర్, ఎపీఎం నర్సింహా, పంచాయతీ కార్యదర్శులు మౌనిక, స్వర్ణలు, ఏఎన్ఎం, ఆశా, అంగన్వాడీ టీచర్లు, సిబ్బంది అందరూ పాల్గొన్నారు. ముల్లగూడెం గ్రామంలో 99, లక్ష్మక్క పెల్లి గ్రామంలో 93 మొత్తం 192 దరఖాస్తులు ప్రజల నుంచి స్వీకరించినట్లు అధికారులు చెప్పారు.

# రాజాపేటలో ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండల కేంద్రంలో గురువారం ఇందిరా గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా పార్టీ జెండాను రాజాపేట మండల కాంగ్రెస్ పార్టీ రాజాపేట అధ్యక్షులు మహేందర్ గౌడ్ ఎగురవేసి మాట్లాడుతూ.. దేశంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాల ద్వారానే ప్రజలకు మేలు జరుగుతుందని, తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత భారీ మెజార్టీతో గెలుపొందిన ఆలేరు శాసనసభ్యులు ప్రభుత్వ విఫ్ బీర్య ఐలయ్యని గెలిపించిన ఘనత ఆలేరు ప్రజలకు ముఖ్యంగా రాజాపేట మండలం నుంచి ఎక్కువ మెజార్టీ ఇచ్చినందుకు మండల ప్రజలకు ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గంలో అభివృద్ధిలో రాజాపేట మండలంను ముందుకు తీసుకెళ్లాలని, అందులో అందరూ భాగస్వాములగుదామని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నియోజకవర్గ మండల గ్రామ నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## యాద్రాద్రి భువనగిరి వార్త

# ప్రారంభమైన ప్రజాపాలన ధరఖాస్తుల కార్యక్రమం

ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా మండలంలోని మోదుగుంట, మొరిపిరాల, సారగండ్లగూడెం, మోదిబావిగూడెం గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. ఈ గ్రామసభల్లో ప్రజల నుండి 423 ధరఖాస్తులు అందినట్లు ఎంపీడీవో నిరంజన్‌వలి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి రాజారాం, ఇంచార్జ్ తహసిల్దార్ పార్ధసింహారెడ్డి, ఎంపీవో పద్మావతి, ఆర్.ఐ యాదగిరి, సీనియర్ అసిస్టెంట్ పాండు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు పాల్గొన్నారు. భువనగిరి డీసీపీ రాజేష్‌చంద్ర మోదిబావిగూడెంలో శాంతి భద్రతలను పర్యవేక్షించి గ్రామసభల కార్యక్రమాన్ని సందర్శించారు.

# ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :



కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆత్మకూరు మండలం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఎదుటకాంగ్రెస్ పార్ట పతాక ఆవి ష్కరణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఘనంగా వేడుకలను జరుపుకున్నారు. ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, ఎంపీపీ తండా మంగమ్మశ్రీశైలంగౌడ్, జడ్పీటీసీ కొడిత్యాల నరేందర్‌గుప్తా, ఫాక్స్ చైర్మన్ జిల్లాల శేఖర్‌రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు జెన్నాయికోడె నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# పూలపల్లి ట్రస్ట్ ఆధ్వర్యంలో మృతురాలి కుటుంబానికి బియ్యం అందజేత

తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి మండలం గోపాల్ పూర్ గ్రామానికి చెందిన పర్వతం మైసమ్మ మరణించడంతో ఆమె కుటుంబానికి పూలపల్లి ట్రసస్ట ఆధ్వర్యంలో 50 కిలోల బియ ్యాన్ని ట్రస్టు వ్యవస్థాపకుడు పూ లపల్లి రాధాకృష్ణ గురువారం అంద జేశారు. ఈ కార్యక్రమంలో సీని యర్ నాయకుడు పూలపల్లి వెంకటేష్ యాదవ్, నారం పెద్ద లు, చిక్కుడు ఆంజనేయులు, దాసరి మహేందర్, గౌడెల్లి నారా యణ, చాకలి ఓ జి, ఉద్యమరి గణేష్, చిలుక వెంకటేష్, రాజ నాల కృష్ణ, కూర యాదగిరి, భీమరి కనక య్యా, గౌడెల్లి శ్రీకాంత్, గౌడెల్లి వైకుంఠం తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలనలో అభయహస్తం దరఖాస్తుల స్వీకరణ

*నేరేడుచర్లటౌన్ డిసెంబర్ 28 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత వ్వం అత ్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా మొదటిరోజు గురువారం నేరేడుచర్ల పట్టణం,మండలంలో గ్రామసభలలో ప్రజాప్రతినిధులు,అధికారులు అభయహస్తం గా ్యరంటీల దరఖాస్తులను స్వీకరించారు.మండలంలోని బోడల్దిన్నెగ్రామంలో ఎం పిపి లకుమల జ్యోతిభిక్షం,తహసిల్దార్ సురిగి సైదులు,కందులవారిగూడెంలో జడ్పిటిసి రాపోలు నర్స య ్య,ఎండివో శంకరయ్య, ఎస్ఐ పరమేష్,డిప్యూటితహసిల్దార్ నలబోలు స్రవం తి,నేరేడుచర్ల మున్సిపాల్టీపరిధిలో మున్సిపల్ చైర్మన్,కమీషనర్ నీలిగొండ వెంకటేశ్వర్లు,మేనేజర్ అశోక్రెడ్డిలు దరఖాస్తులు స్వీక రించా రు.మండలంలోని అన్ని గ్రామాల్లో,మున్సిపాల్టీపరిధిలోని అన్ని వార్డుల్లో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటుచేసి ప్రజలకు దరఖాస్తుఫారాలు అందజేసిద రఖాస్తులు స్వీకరిం చారు.ఆయా కార్య క్రమాలలో కౌన్సిలర్లు కొనతం చినవెంక టరెడ్డి,బచ ్చలకూరి ప్రకాశ్,నూకల సుగుణమ్మ,షేక్ షహనాజ్,పట్టణ కాంగ్రెస్పార్టీ అధ్యక్షుడు నూకల సందీప్రెడ్డి,ఎంపివో విజయకువ ారి,సర్పంచ్లు వేము ప్రియాంక,కొడిద మనోజ్,ట్రాన్స్కో శ్రీని



వాస్,ప్రత్యేకఅధికారి రాజేశ్వరి,పంచాయితీ కార్యదర్శులు శివకృష్ణ, వరియానాయక్,బాదె నాగరాజు,గజ ్జల కోటేశ ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# నేరేడుచర్లలో ఏఐటియుసి విజయోత్సవం

*నేరేడుచర్లటౌన్ డిసెంబర్ 28 ప్రభాతవార్త*

సింగరేణి ఎన్నికల్లో సిపిఐ అనుబంధ సంఘం ఏఐటియుసి ఘన విజయం సాధించిన సందర్భంగా గురువారం నేరేడుచర్లలో సిపిఐ,ఏఐటియుసి,సిపిఐఅనుబంధ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో విజయోత్సవం జరుపుకొని మిఠాయిలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కమిటి సభ్యుడు,తెలంగాణవ్య.కా.సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ధనుంజయనాయుడు మాట్లాడుతూ చట్టసభల్లో సీట్లు లేకపోయినా,ఓట్లు లేకపోయినా నిత్య ం ప్రజలమధ్య ఉండిపోరాడే కమ్యూనిస్టలను ప్రజలు నిరంతరం ఆదరిస్తారని,అధికార దాహంతో ప్రజలకు అందుబాటులో లేకుండా ప్రజలను కలవకుండా ఉన్నవారిని శంకరగిరి మాన్యాలు పట్టిస్తారని ఆయన అన్నారు.భవిష్యత్లో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లోను,స్థానిక సంస్థల ఎన్నికల్లోను ప్రజాభీష్టం మేరకే పొత్తులు కుదుర్చుకొని ముందుకు వెళతామని,కాంగ్రెస్ ప్రభుత్వం ఈరోజు నుండి ప్రజాపాలన కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని,ఎలాంటి అరమరికలు లేకు ండా అర్హులకే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని,దశాబ్దాల తరబడి రేషన్కార్డులేక,సొంత ఇల్లులేక ప్రజలు అల్లాడుతున్నారని ఎట్టకేలకు ప్రజాప్రభుత్వం అధికారంలోకి



రావడం వలన తమ అవసరాలు తీరుతాయని ప్రజలు ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నారని వారి ఆశలు వమ్ముచేయకుండా తగుచర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఏఐటియుసి మండల అధ్యక్షుడు ఊదర వెంకన్న,ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను,కొత్తపల్లి సైదులు,రాపోలు బసవయ్య,మన్నెం సత్యం,గుడిపాటి సైదులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

*హుజూర్నగర్టౌన్ డిసెంబర్ 28 ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న ఆరు గ్యారంటీలను సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ దొంతగాని లక్ష్మమ్మ,మాజీ మున్సి పల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్గౌడ్ అన్నారు.గురువారం మున్సిపాల్టీపరిధిలోని 20వవార్డ్లో ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ఆవార్డ్ కౌన్సిలర్ దొంతగాని పద్మతో కలిసి వారు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత ్వ ంఅందిస్తున్న ఆరు గ్యారంటీ హామీలను పొందడానికి కావలసిన దరఖాస్తు పత్రాలను సంబంధిత శాఖల సిబ్బందితో ప్రభు త్వమేఅం దజేస్తుందని,అర్హులైన లబ్ధిదారులు వాటిని సద్వినియోగం చే



సుకో ని దరఖాస్తు చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు పండ్ల హుసే ్నన్గౌడ్,దొంతగాని జగన్,గండు అర్జున్,తురక వీరబాబ ు,అంజి, రవి,గణపతి,కవిత,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కాంగ్రెస్పార్టీ ఆవిర్భావ దినోత్సవం

*హుజూర్నగర్టౌన్ డిసెంబర్ 28 ప్రభాతవార్త*

హుజూర్నగర్ పట్టణంలోని ఇందిరాభవన్లో కాంగ్రెస్పార్టీ 139వ ఆవిర్భావ వేడుకలను పట్టణ కాంగ్రెస్పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్పార్టీ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్,దక్షిణ మద్య రైల్వేబోర్డు మెంబర్ యరగాని నాగన్నగౌడ్లు కాంగ్రెస్పార్టీ జెండా ఎగురవేసిఅనంతరం కేక్కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్పారీ ్టలో ఎందరో మహోన్నతమైనటువంటి జాతీయ నా యకుల త్యాగాలఫలితంగా దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందన్నారు.స్వతంత్ర భారతదేశం అభివృద్ధికి అలాగే ప్రపంచంలోనే గొప్పదేశంగా అభివృద్ధి చెందడానికి కాంగ్రెస్పార్టీ కృషి చేసిందన్నారు.నెహ్రూ,ఇందిరాగాంధీ,రాజీవ్గాంధీలతోపాటు ఎందరో కాంగ్రెస్పార్టీ ప్రధానులు దేశంలో బ్యాంకుల జాతీయకరణ,భూ సంస్కరణల అమలు,పేద బడుగు వర్గాలకు ఎన్నో సంక్షేమపథకాలు అమల్లోకి తెచ్చిన ఘనతగల పారీ ్ట కాంగ్రెస్ అని కొనియాడారు.రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కేంద్రంలో కాంగ్రెస్పార్టీ అధికారంలోకి రావడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఈ సందర్భంగా నాయకులు కోరారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అరుణ్కుమార్దేశ్ముఖ్,ఎంపిపి గూడెపు శ్రీనివాస్,మాజీ



మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్గౌడ్,కస్తాల శ్రావ ణ్కుమార్,ఎండి.అజీజ్పాషా,గొట్టె వెంకటరామయ్య,సుంకరి శివరా ంయాదవ్,కోతి సంపత్రెడ్డి,తేజావత్ రాజానాయక్,ముశం సత్యన ారాయణ,సుబ్బరాజు,బెంజిమన్, చప్పిడి సావిత్రి,శివపార్వతి,సులువ చంద్ర శేఖర్,మేళ్లచెరువు ముక్కంటి,పోతుల జ్ఞానయ ్య,మధిర ప్రతాప్రెడ్డి,బచ్చు రామారావు,కోల మట్టయ ్య,పాశం కోట మ్మ,ఇట్టిమళ్ల బెంజిమన్,తేజావత్ సైదుల ునాయక్,ఒర్సు వెంకటేశ్వర్లు,బొడ్డు గోవిం దంరావు,ంవినాయింక్,బె ల్లంకొండ శ్రీనివాస్,కస్తాల సైదులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# కన్నులపండువగా తిరుప్పావడ సేవాఉత్సవం

*మేళ్ళచెరువు డిసెంబర్ 28 ప్రభాతవార్త*



స్థానిక శ్రీగోదాభూనీళా సమేత శ్రీవెంకటేశ ్వరసా ్వమి ఆల యంలో,శ్రీనగర్కాలనీలో వేంచేసియున్న శ్రీదేవిభూదేవి సమేతశ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆల యంలో గురువారం ధనుర్మాస ఉత్స వ కార్య క్రమాలలో భాగంగా తిరుప్పావడ సేవాఉత్స వ ం,అష్టోత్తర శత నావ ాలతో అమ్మవార్లకు కుంకుమార్చనలు, 12వభాగం తిరుప్పావై పాశుర పఠనం,ప్రవచనములు,సప్తహారతులు,తీర్ధప్రసాదవితరణ,గుడిసేవలు కన్ను లపండువగా జరిగాయి.శ్రీషిరీ ్డసాయిబాబా ఆలయంలో పల్లకీసే వఉత్స వములు,అభిషేకములు,హారతులు ఘనంగా జరిగాయి. ఈకా ర్యక్రమంలో సుదర్శనం ప్రస ాదాచ ార్యుల ు,మో హనకృ ష్ణమాచా ర్యులు,యాతవాకిళ్ల భానుకిరణ్శర్మ,నల్లాన్చక్రవర్తుల వెంకటప్రస ాదాచ ార్యులు,చెట్లూరి వాసుదేవాచారు ్యలుకొంకపాక శివవ విష్ణువ ర్ధనశర్మ, శివధనుంజయశర్మ,సురేంద్రశర్మ అధిక సంఖ్యలో భక్తులు పాల్ ్గన్నారు.

# ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందించడమే ధ్యేయం

**- ఎంపిడివో ఇసాక్ హుస్సేన్**



*మేళ్ళచెరువు డిసెంబర్ 28 ప్రభాతవార్త*

మండలంలోని వెంకటరామపురం గ్రామంలో గురువారం జరిగిన ప్రజాపాలన ప్రారంభసభల్లో ఎంపిడివో మహ్మద్ ఇసాక్హుస్సేన్ మాట్లాడుతూ ప్రభు త్వ పథకాలన్నీ ప్రజలకు స క్రమంగా అందించడమే తమ ధ్యేయమన్నారు.ప్రభుత్వ 6 గ్యారంటీల పథకాలగురించి, దరఖాస్తుల స్వీకరణ గురించి వివరించారు.ఈ సభలలో ఆర్డీవో జగదీశ్వర్రెడ్డి,ఎస్ఐ సురేష్యాదవ్,సర ్పంచ్ బేత కల్పన వీరనాగిరెడ్డి,అధికారులు నాగే శ్వరరావు,మంత్రిప్రగడ శశిధర్,రంగరా జు,శైల జ,కృష్ణ మోహన్,నజీర్,కృష్ణయ ్య,వీరనాగరాజు,పవన్కుమార్తోపాటు ప్రజాప్రతిని ధులు,గ్రామప్రజలంతా పాల్గొన్నారు.

# ఆరు గ్యారంటీలను సద్వినియోగం చేసుకోవాలి

*హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 28 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా కొలువైన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకు వచ్చిన ఆరు గ్యారంటీలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలనిఐఎన్‌టియుసి రాష్ట్ట ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్నగౌడ్,మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చన రవి అన్నారు.గురువారం మున్సిపాల్టీపరిధిలోని 1వ వార్డ్‌లోని దద్దనాల చెరువులో ప్రజాపాలన కార ్యక్రమాన్ని వారు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా ప్రభుత్వం ఏర్పడిన రెండు రోజుల్లోనే మహిళలకు ఉచిత బస్‌ప్రయాణం,ప్రభుత్వ ఆస్పత్రిలో రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద రూ.10 లక్షలు వైద్య సహాయానికి శ్రీకారం చుట్టారన్నారు.మిగిలిన 4గ్యారంటీలను ప్రజాపాలన పేరుతో అమలుచేయడం గొప్పవిషయ ‌మన్నారు .కాంగ్రెస్‌పార్టీ ద్వా రానే ప్రతి పేదవానికి న్యాయం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసరెడ్డి,పట్టణ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు తన్నీరు మల్లికా రు ్జన్‌రావు,వార్డు కౌన్సిలర్ కొమ్ము



శ్రీను,జక్కుల శంభయ్య,గొట్టెవెంకటరామయ్య,కోడి ఉపేందర్,నందిగామ శ్రీని వాస్, వీరబాబు,ముక ్కంటి,ఉద్దండు,హనీ ఫ్,వెంకటేశ్వర్లు,వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన కార్యక్రమాన్ని పరిశీలించిన డిఎంహెచ్‌వో

*హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 28 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ా ్టత ్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా వైద్య,ఆరోగ్యశాఖఅధికారి డా.కోటాచలం అన్నారు.గురువారం హుజూర్‌నగర్ మున్సిపాల్టీ పరిధిలో 15,16వ వార్డుల్లో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు.ఈ సందర్బంగా ప్రజాపాలన సంబంధించిన దరఖాస్తుఫారం నింపబడుతున్న విధానం,ప్రజల కోసం వైద్యఆరోగ్యశాఖ ఏర్పాటుచేసిన ప్రథమ చికిత్స కేంద్రాలను ఆయ న తనిఖీ చేసి వైద్యసిబ్బందికి తగు సలహాలు,సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ స్టాటిస్టికల్ అధికారి వీరయ్య,మండల ఆరోగ ్య విస్తరణ



అధికారి గజగంటి ప్రభాకర్,16వ వార్డు ఇంఛార్ ్జ కోటి,కౌన్సిలర్ కారింగుల విజయవెంకటేశ్వర్లు,ఆరోగ్య,మున్సిపల్ శాఖల సిబ ్బంది,ప్రజాప్రతి నిధులు,వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరు ప్రభుత్వ పథకాలకు దరఖాస్తు చేసుకోవాలి

*హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 28 ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత ్మకంగా చేపట్టిన ఆరు గ్యారంటీ పథకాలకు అర్హులైన ప్రతి ఒక ్కరు దరఖాస్తు చేసుకోవాలని కాంగ్రెస్ జిల్లా నాయకులు ఎస్‌కె.మన్సూర్‌అలీ అన్నారు.గురువారం హుజూర్‌నగర్‌లోని 5వ వార్డ ్డులోని వర్తకసంఘంభవనంలో ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా ప్రజలకు అందజేస్తున్న ఆరు గ్యారంటీల దరఖాస్తు పత్రాలను నింపి వార్డు అధికారులకు అందజేశారు.ఈ సందర్బంగా మన్సూర్‌అలీ మాట్లాడుతూ దరఖాస్తు చేసు కున్న అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం అందించే పథకాలు ఖచి ్చతంగా అందుతాయన్నారు.ఈనెల 28నుండి జనవరి 6వ తేదివరకు ప్రజాపాలన కార్యక్రమం కొనసాగుతుందని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వార్డుఅధికారి సతీష్,వెంకటేశ్వర్లు,వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# బూరుగడ్డ దేవాలయంలో ఘనంగా లక్ష కుంకుమార్చన

*హుజూర్‌నగర్‌రూరల్ డిసెంబర్ 28 ప్రభాతవార్త*



హుజూర్‌నగర్ మండలంలోని బూరుగడ్డ గ్రామంలో వేంచేసియున్న ఆదివరాహ లక్ష్మినృసింహవేణుగోపాలస్వామిఆలయంలో గురువారం స్వామివారికి లక్ష కుంకుమార ్చన,లక్ష తులసిపూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సుప్ర వితరణ నిర్వపి ంచారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో లక్ష్మణ్‌రావు,ఆలయ కమిటి చైర్మన్ ౧ం డు సైదు లు,అర ్చకులు ముడుంబై హరీష్‌కుమారాచార్యులు,మ నోహరాచార్యులు,ధర్మకర్తలు సురభికుశేల్,గువ్వల కిట్టయ్య,యరగాని గురవయ్య,పులిపాటి వెంకటేశ్వర్లు,కొత్త కళావ తి,లక్ష్మిప్రియాంక,సంగీత,ఉషారాణి,రూ ప,రమాదేవి,మమత,యరగానిపూర్ణ,చిమట సోమలింగ ం,లింగయ్య,గోవిందరెడ్డి,కిరణ్‌గౌడ్,రమేష్,ఉపేందర్,భక్తులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికై ప్రజాపాలన

*త్రిపురారం,28డిసెంబర్,(ప్రభాతవార్త:*



కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అమలు చేస్తుననన 6గ్యారెంటీ పథకాలలో భాగంగా మండలంలో గురువారం ప్రారంభమైన ప్రజా పాలనలో వివిద పథకాల కింద లబ్ది పొందేందుకు అధికారులకు ధరఖాస్తులను సమర్పించారు.ఈ సందర్భంగా మండలంలోని అ ల్వా ల్‌పాడు, చెన్నాయిపాలెంలలో ఎంపిపి అనుముల పాండమ్మ శ్రీని వాస రెడ్డి,జెడ్పీటిసి ధనావత్ భారతి భాస్కర్‌నాయక్‌లతో కలిసి కార్య క్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడారు. దీర్ఘకాలంగా ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యల్లో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న మహాలక్ష్మి,రైతు భరోసా, చేయూత, ఇంది రమ్మ ఇండ్లు, గృహజ్యోతి పథకాల కింద చెన్నాయిపాలెం,రూ ప్లతండా,లచ్చుతండా గ్రామాల బృంద అధికారులు తహసీల్దార్ గాజుల ప్రమీల, ఆర్ అలివేలు మంగమ్మ,ఎంపివోధనాపాటి భిక్షంరాజు,కార్యాలయపర్యవేక్షకులు సత్యప్రభలఆధ్వర్యంలో అధికారులబృందం252మంది లబ్ది దారులనుండి ధరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఐ కైకూరి వీరశేఖర్, ఏఈలుజొన్నలగడ్డవెంకట్‌రెడ్డి,రవీందర్‌రెడినడ,సర్పంచులు చెవుల రామయ్య, నామరాజు, ధనావత్ బాజు, మంగతానాయక్, ఆర్‌ఐలు గుండెబోయిన సైదులుయాదవ్,వంగూరి ఝాన్సీ,సీనియర్ అసిస్టెంట్ తాటి శ్రీనివాస్, ఎపివో శ్యామల, పంచాయతీ కార్యదర్శులు ఎస్‌కె జాఫర్,గందె అశోక్,తదితరులు పాల్గొన్నారు.




# అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు

**- మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చన రవి**

*హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 28 ప్రభాతవార్త*



అర్హులైన ప్రతి పేదవానికి ప్రభుత్వ సంక్షేమపథకాలు అందించాలనే లక్ష్యంతో ప్రజాపాలన పేరుతో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం పేద బడుగు,బలహీన వర్గాల సంక్షేమంకోసం ప్రజలవద్దకే ప్రజాపాలన తెచ్చిందని మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చన రవి అన్నారు.గురువారం మున్సిపాల్టీపరిధిలోని 24వ వార్డులో ప్రజాపాలన కార్యక్రమాన్ని వార్డు కౌన్సిలర్ గుంజ భవానితో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ ్టంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేసే లక్ష్యంతో ప్రజాపాలన కార్యక్రమం ద్వారా అర్హులైన వారందరి వద్దనుండి దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందన్నారు. జనవరి 6 వరకు లబ్దిదారుల నుండి దరఖాస్తులు స్వీకరించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ వార్డు ఇంఛార్జ్ ఎడ్ల విజయ్,వార్డు అధికారి ఆకుల నర్సింహారావు,నాయకులు మేకల నాగేశ్వరం ావు,లబ్ ్ధిదారులు,వార్డుప్రజలు పాల్గొన్నారు.

# పశ్య వెంకటరెడ్డి మృతి సిపిఐ పార్టీకి తీరనిలోటు

*హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 28 ప్రభాతవార్త*



హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన సిపిఐ నాయకులు దివంగత కామ్రేడ్ పశ్య వెంకటరెడ్డి మృతి సిపిఐపారీ ్టకి తీరనిలోటని సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు.గురువారం హుజూర్‌నగర్‌లోని దివంగత కామ్రేడ్ వెంకటరెడ్డి నివాసగృహంలో ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పి ంచి కుటుంబసభ్యులను పరామర్శించి సంతాపం తెలిపారు.ఈ సందర్బంగా బెజవాడ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ హుజూర్‌నగర్ ప్రాంతంలో సిపిఐ చేపట్టిన ప్రతి కార్యక్రమంలో వెంకటరెడ్డి చురుకుగా పాల్గొనేవారన్నారు.పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఆయన చేసిన సేవలు మరువలేనివన్నారు.వెంకటరెడ్డి ఆశయసాధన కోసం సిపిఐ నాయకులు,కార్యకర్తలు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గసభ్యులు కంబాల శ్రీనివాస్,పోకల వెంకటేశ్వర్లు,మండవ వెంకటేశ్వర్లు,దేవరం మల్లీశ ్వరి,సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు,పశ్య పిచ్చమ్మ,దేవరంరవీందర్‌రెడ్డి,కృష్ణారెడ్డి,సు జాత తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలనతో పేదవర్గాలకు మేలు

*హుజూర్‌నగర్‌రూరల్ డిసెంబర్ 28 ప్రభాతవార్త*



కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత ్మకంగా అమలు చేయనున్న ఆరు గ్యారంటీల కోసం గ్రామస్థాయిలో అర్హులైన పేద ప్రజల గుర్తింపుకోసం ప్రజాపాలన కార్యక్రమం చేపట్టడం జరిగిందని ఎంపిపి గూడెపు శ్రీనివాస్ అన్నారు.మండలంలోని అంజ లీపురం, బూరుగడ్ ్డ,అమరవరం గ్రావ ాల్లో ప్రజాపాలన కార్యక్రవ ాన్నిప్రా రంభించి మాట్లాడుతూ అని ్నవరా ్గల ప్రజలు సంక్షేమ పథకాల కోసం దరఖాస్తు చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి కొప్పుల సైదిరెడ్డి,ఎంపిడివో లావణ్య,ఏఈ సాయిరాం,సర్పంచ్‌లు గుజ్జుల సుజాత అంజిరెడ్డి,సలీమా రంజన్,రామనర్సమ్మ,ఎంపిటిసి సింగతల వెంకటరెడ్డి,పిఏసిఎస్ చైర ్మ న్ కట్ట గోపాలరావు,వైస్ చైర్మన్ ఉస్తేల శ్రీనివాసరెడ్డి,ఎఈ శ్రీనివాస్,వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ప్రజాపాలన కార్యక్రమం సెంటర్లను సందర్శించిన సీఐ: రాఘవేందర్‌రెడ్డి

**పెద్దఅడిశర్లపల్లి,డిసెంబర్28,(ప్రభాతవార్త):**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా గురువారం నాడు మండలంలోని పిఏపల్లి, బాలాజీనగర్ తండా,చిల్కమర్రి,అక్కంపల్లి గ్రామపంచాయతీలోని సెంటర్లను కొండమల్లేపల్లి సీఐ రాఘవేందర్‌రెడ్డి, గుడిపల్లి ఎస్ఐ రంజిత్‌రెడ్డిలు సందర్శించి పరిశీలించడం జరిగింది,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో నెల 28 నుంచి 6వ తేదిన వరకు కొనసాగే ప్రజాపాలన కార్యక్రమంలో ప్రజలకు,అధికారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రతి గ్రామపంచాయతీ సెంటర్‌లలో పోలీసుల బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు,ప్రజలందరు తమ గ్రామపంచాయతీ కార్యలయలలో ఏర్పాటు చేసిన కౌంటర్ సెంటర్లలో క్యూలైన్లు పాటించి అధికారులకు సహకరించాలని వారు కోరారు,మండలంలో ప్రజలందరు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు.

## అన్ని గ్రామాలలో అర్హులకు పథకాలు వర్తింపచేస్తాం - ఎమ్మార్వో

**నార్కట్‌పల్లి, డిసెంబర్ 28 ప్రభాతవార్త**



మండలంలోని అన్ని గ్రామాలలో రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులలో పేర్కొన్న విధంగా ఉన్న అర్హులందరికీ ప్రభుత్వం అమలు చేయబోతున్న ఆరుగ్యాంటీలు అమలు అయ్యేలా లబ్దిదారుల వివరాలను పారదర్శకంగా సేకరించి ప్రభుత్వానికి అందజేస్తామని నార్కట్‌పల్లి తహశిల్దార్ రాధ అన్నారు.గురువారం రాష్ట్ర ప్రభుత్వం సూచనల మేరకు అమలు చేస్తున్న ప్రజాపాలన కార్యక్రమానికి నిర్వహిస్తున్న గ్రామసభలను మండలంలోని బాజకుంట గ్రామంలో ఆమె ప్రారంభించి మాట్లాడారు.అర్హులందరి వద్దనుండి టీం సభ్యులు దరఖాస్తులు స్వీకరిస్తారని ఆమె అన్నారు.కార్యక్రమంలో ఆర్ఐ తరుణ్, గ్రామ సర్పంచ్ సరిత, స ంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ పథకాలు వర్తించేలా చర్యలు తీసుకుంటాము

**నార్కట్‌పల్లి, డిసెంబర్ 28 ప్రభాతవార్త**



రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలు అందరికీ అందేవిధంగా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేసి అర్హులందరికీ అన్ని పథకాలు చేరేలా చూడాలని కొండపాకగూడెం గ్రామ సర్పంచ్ కొమ్మనబోయిన మల్లేష్ , ఎంపిడిఓ అన్నారు.గురువారం గ్రామంలో సర్పంచ్ కొమ్మనబోయిన మల్లేష్ ఆధ్యక్షతన నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభలో వారు పాల్గొని మాట్లాడారు.కార్యక్రమంలో ప్రజాపాలన టీం సభ్యులు ఎంఏఓ గిరిప్రసాద్, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ సంతోష్ రెడ్డి, ఎలక్రిసిటీ ఏఈ చంద్రశేఖర్, ఈసీ రాంబాబు, టెక్నికల్ అసిస్టెంట్ నరసింహారెడ్డి అన్ని డిపార్ట్‌మెంట్ల అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**-ఎంపీడివో ఆజ్మీరా దేవిక,ఎంపివో మోహన్‌రెడ్డి**

**పెద్దఅడిశర్లపల్లి,డిసెంబర్28,(ప్రభాతవార్త):**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజాపాలన కార్యక్రమన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడివో ఆజ్మీరా దేవిక,ఎంపివో మోహన్‌రెడ్డి అన్నారు, గురువారం ప్రజాపాలన భాగంగా మండలంలోని అక్కంపల్లి, బాలాజీనగర్‌తండా, చిల్కమర్రి, పిఏపల్లి గ్రామపంచాయతీలలో ప్రత్యేక అధికారులు ప్రారంభించారు,అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి చేపడుతున్న ఆరుగ్యారెంటీల సందేశాన్ని చదివి, ప్రజలకు వినిపించారు, ఈ సందర్భంగా పిఏపల్లి గ్రామసభలలో ఎంపిడివో ఆజ్మీరా దేవిక మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ప్రజాపాలన కార్య క్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు,సర్పంచ్ గోర్ల సైదమ్మ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజాపాలన కార్యక్రమం ఈ నెల 28 నుంచి జనవరి 6వ తేది వరకు మన గ్రామపంచాయతీలలో 6 కౌంటర్లును ఏర్పాటు చేసి అధికారులు దరాఖాస్తులు తీసుకోవడం జరుగుతుంది,దరాఖాస్తు ఫారాల కోసం జీరాక్స్ షాపులకు వెళ్లవలసిన అవసరం లేదు,గ్రామపంచాయతీలోని



అందు బాటులోనే ఉన్నాయని ఆమె తెలిపారు,గ్రామ ప్రజలందరు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారి ఓర్సు కావ్య, పంచాయతీ కార్యదర్శి వినోదు, ఫీల్డ్‌అసిస్టెంట్లు నాగేష్,అంగన్‌వాడి టీచర్ సరిత తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**-ఎంపిడివో బాలరాజరెడ్డి,తహాసిల్ధార్ దివ్యరెడ్డి**

**కొండమల్లేపల్లి,డిసెంబర్ 28,ప్రభాతవార్త:**

ప్రజలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడివో బాలరాజరెడ్డి. తహాశీల్దార్ దివ్యరెడ్డి లు అన్నారు.గురువారం ప్రజాపాలన భాగంగా మండలంలోని దంజిలాల్‌తండా,చింతచెట్టుతండా,పెండ్లిపాకల గ్రామలల్లో కాంగ్రెస్ ప్రభ/త్వం ఆరు గ్యారెంటీలకు దరఖాస్తులను స్వీకరించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతు చింతచెట్టుతండా గ్రామంలో 131మంది,దంజిలాల్‌తండా గ్రామంలో 48మంది,గుర్రపుతండాలో 61 మంది, పెండ్లిపాకల గ్రామంలో 227 మంది దరఖాస్తులు చేసుకున్నట్లు వారు తెలిపారు.ఆయా గ్రామల్లో మహిళలకు దరఖాస్తుల చేసుకోవడానికి



బారీ ఎత్తున తరలివచ్చారు,ఈ కార్య క్రమంలో సర్పంచులు రమావత్ లలిత భీంసింగ్‌నాయక్, మేకల పార్వతమ్మశ్రీనివాస్ నాయక్,ఎంపిటీసీ రమావత్ జగన్‌నాయక్, పంచాయతీ కార్యదర్శులు,వార్డు సభ్యులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యాసేవారత్న అవార్డు అందుకున్న చెన్నయ్య

**నార్కట్‌పల్లి, డిసెంబర్ 28 ప్రభాతవార్త**



హైద్రాబదులోని త్యాగరాయ గాన సభలో ఇందిరా ఆర్ట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మండలంలోని యల్లారెడ్డిగూడెం గ్రామంలోని శ్రీ కృష్ణవేణి హైస్కూల్ కరస్పాండెంట్ మరియు ప్రిన్సిపాల్ మట్ట చెన్నయ్యను "విద్యా సేవా రత్న" అవార్డుతో సత్కరించారు.

## అక్రమ ఇసుక రవాణా ట్రాక్టర్లను పట్టుకున్న పోలీసులు

**నార్కట్‌పల్లి, డిసెంబర్ 28 ప్రభాతవార్త**

మండలంలో అక్రమంగా ఇసుక రావాణా చేస్తున్న 7 ఇసుక ట్రాక్టర్లను మండలంలోని అమ్మనబోలు రోడ్డు వద్ద గురువరాం ఉదయం నల్లగొండజిల్లా టాస్క్‌ఫోర్స్ అధికారులు మరియు పోలీస్ సిబ్బంది పట్టుకున్నట్లు స్థానిక ఎస్సై సైదాబాబు తెలిపారు.వీరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేయస్తున్నట్లు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ వేడుకలు

**నార్కట్‌పల్లి, డిసెంబర్ 28 ప్రభాతవార్త**

మండలంలోని గోపలాయిపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు.మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, ఎంపిటిసి పాశం శ్రీనివాస్ రెడ్డి,దార యాదయ్య గ్రామంలో పార్టీ జెండాను ఆవిష్కరించి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు వెంకట్ నర్సింహ్మారెడ్డి,బెల్లి గణేష్, వార్డు సభ్యులు జితేందర్ రెడ్డి, కుకుట్ల గోపాల్,దేశగాని వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## దేశానికి స్వాతంత్ర్యం,తెలంగాణకు రాష్ట్రాన్ని ఇచ్చింది కాంగ్రెస్‌పార్టీనే

**- ఆవిర్భావ వేడుకల్లో అధ్యక్షులు బీమనపల్లి సైదులు**

**మునుగోడు డిసెంబర్ 28 ప్రభాతవార్త**

మునుగోడులో కాంగ్రెస్‌పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.గురువారం వేడుకల్లో భాగంగా మండలపార్టీ అధ్యక్షులు బీమనపల్లి సైదులు మాట్లాడుతూ భారత జాతీయ కాంగ్రెస్ 139వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తలకు, అభిమానులకు, నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు.1885 డిసెంబర్ 8న బొంబాయిలో 72మందితో ఏర్పడ్డ జాతీయ కాంగ్రెస్‌పార్టీ నేడు దేశంలో 140కోట్ల ప్రజల హృదయాలను గెలుచుకుందన్నారు.దేశానికి స్వాతంత్ర్యంను, తెలంగాణ ప్రజల 60ఏళ్ల ఆకాంక్షలను తీర్చిన ఘనతకాంగ్రెస్ పార్టీదేనన్నారు.రాహుల్‌గాంధీ త్వరలో చేపటేయాత్ర ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ కుంభం శ్రీనివాసరెడ్డి, నాయకులు నారబోయిన రవిముదిరాజ్,పాల్వాయి చెన్నారెడ్డి, పాలకూరి యాదయ్య, పందుల భాస్కర్,సాగర్ల లింగస్వామి,బాతరాజు సత్తయ్య, పాల్వాయి జితేందర్‌రెడ్డి,మేకల ప్రమోద్‌రెడ్డి, ఎండి.అన్వర్, సూర్య ప్రకాశ్, సిలివేరు సుదర్శన్, ఎండి.రఫీక్, జిట్టగోని సైదులు,పందుల ఉదయ్,వివిధ గ్రామశాఖల అధ్యక్షులు,పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

## ప్రజాపాలనలో దరఖాస్తుల స్వీకరణ

**మునుగోడు డిసెంబర్ 28 ప్రభాతవార్త;** ప్రజాపాలనలో భాగంగా 6 గ్యారంటీలకు సంబంధించిన దరఖాస్తు ఫారాలను మండలంలోని పలు గ్రామాల్లో గురువారం అధికారులు స్వీకరించారు. చల్మెడ, వెల్మకన్నె, కల్వలపల్లి, పలివెల గ్రామాలలో సంబంధిత అధికారులకు కౌంటర్లలో దరఖాస్తులు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజాపరిషత్ సీఈవో ప్రేమ్ కరణ్‌రెడ్డి కల్వలపల్లి,కల్వకుంట్ల గ్రామంలో ఏర్పాటు చేసిన దరఖాస్తులను సీ ్వకరించే కౌంటర్లను పర్యవేక్షించి రిజిస ్టర్లను తనిఖీ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రజా పాలనకు సంబందించి టీం లీడర్స్,మండల అభివృద్ధి అధికారి ఆర్.భాస్కర్, తహసిల్దార్ నరేందర్, సూపరిండెంట్ విజయభాస్కర్, డిప్యూటి తహసిల్దార్ నేలపట్ల నరేష్, సబ్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు, ఎంపివో సుమలతరెడ్డి, ఎంపిపి కర్నాటిస్వామి యాదవ్, జడ్‌పిటిసి నారబోయిన స్వరూపరాణి, గ్రామపంచాయితీల సర్పంచ్‌లు,కార్యదర్శులు,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# ప్రజాపరిపాలన కార్యక్రమం ప్రారంభం

**హాలియా, ప్రభాతవార్త, డిసెంబర్ 28:** హాలియా మున్సిపాలిటీలోని 1వ వార్డు ఇబ్రహీంపేట, 2వ వార్డు అలీనగర్, సాయిప్రతాన్‌నగర్‌లో ప్రజాపరిపాలన కార్యక్రమాన్ని రెండవ వార్డు కౌన్సిలర్ యడవల్లి అనుపమనరేందర్‌రెడ్డి అధ్వర్యంలో హాలియా మున్సిపాలిటీ కమీషనర్ కందిమళ్ల వీరారెడ్డి, పీడీ రాజ్‌కుమార్‌లు గురువారం ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ అభయ హస్తం గ్యారెంటీల ధరఖాస్తు స్వీకరణ 28 నుంచి జనవరి 6 వరకు మున్సిపాలిటీ అధికారులు తీసుకోనున్నట్లు ప్రజలు అవకాశ్నా సద్వినియోగం చేసుకొని ప్రభుత్వానికి సహాకరించాలని కోరారు. మొదటి రోజు మండలంలోని కొత్తపల్లి గ్రామ పంచాయతీ నుంచి 138 ధరఖాస్తులు, హజారీగూడెంలో 105 ధరఖాస్తులను, హాలియా మున్సిపాలిటీలో 217 ధరఖాస్తులను స్వీకరించినట్లు అనుముల మండల తహసీల్దార్ జయశ్రీ, ఎంపీడీవో లక్ష్మీలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి, కౌన్సిలర్లు నల్లబోతు వెంకటయ్య, చింతల చంద్రారెడ్డి, నల్లబోతు వెంకటయ్యయాదవ్, యడవల్లి మహేందర్‌రెడ్డి, కీసరి యుగేందర్‌రెడ్డి, అలుగుల బ్రహ్మానందరెడ్డి, సర్పంచ్ బూడిద స్వాతివిజయ్, ఉపసర్పంచ్ ఉడుతూరి రామాంజిరెడ్డి, అలుగుల రమణారెడ్డి, ఉడుతూరి కోటిరెడ్డి, పల్లె శ్రీనివాస్‌రెడ్డి, బూరుగ ముత్యాలు, గోవర్ధన్, కొండలు, సైదయ్య, చారి, అంజాద్‌ఖాన్, ఈగల కొండలు, లింగాల ప్రభాకర్, చాపల వెంకన్న, అక్బర్‌ఖాన్, చాపల సైదులు, కీసరి రాంరెడ్డి, సైదాచారి, నాదెండ్ల వెంకటయ్య, అనుముల సాయి, అంజి, గ్రామ ప్రజలు,నాయకులు, అధికారులు పాల్గొన్నారు.





# ప్రజా పాలనలో పాల్గొన్న ఎంపిపి గుత్తా ఉమాదేవి ప్రేమ్‌చందర్‌రెడ్డి



**సంస్థాన్‌నారాయణపురం, డిసెంబర్, 28 ప్రభాతవార్త**

సంస్థాన్‌నారాయణపురం మండలం గుడిమల్కాపురం, కోతులాపురం, మహ్మదాబాద్, అల్లందేవిచెర్వు గ్రామాల్లో గురువారం చేపట్టిన ప్రజా పాలన గ్రామ సభల్లో ఎంపిపి గుత్తా ఉమాదేవి ప్రేమ్‌చందర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సిఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేయడంలో భాగంగా ఈ సభలను నిర్వహించి లబ్దిదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరు ఈ సభలను సద్వినియోగం చేసుకుని గ్యారంటీ పథకాలను పొందాలన్నారు. అదే విధంగా అల్లందేవిచెర్వులో నిర్వహించిన గ్రామ ప్రజా పాలన కార్యక్రమంలో సర్పంచు సుర్వి యాదయ్యగౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ది దారులను నుంచి ధరఖాస్తులను స్వీకరించారు. ఆయా గ్రామాల్లో జరిగిన కార్యక్రమాల్లో జెడ్పీటీసి భానుమతి, తహశీల్దార్ కృష్ణ, ఎంపిడిఓ రాములు, స్పెషల్ ఆఫీసర్ జైపాల్‌రెడ్డి, మండల అధికారులు, అంగన్‌వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి పేదవారికి సంక్షేమ పథకాలు అందిస్తాం : ఎమ్మెల్యే వేముల వీరేశం

చిట్యాల, డిసెంబర్ 28, ప్రభాతవార్త: మున్సిపాలిటీ పరిధిలోని శివనేనిగూడెం 1వ వార్డులో ప్రజా పాలనలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన అభయహస్తం గ్యారెంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ముఖ్య అతిథిగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల సందర్భంలో సోనియా గాంధీ ప్రకటించిన 6 గ్యారంటీ స్కీమ్‌లను ప్రతి లబ్దిదారులకు అందజేయడం కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం వచ్చిందని అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోనే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, ఆరోగ్యశ్రీ కింద రూ. 10లక్షలకు పెంపు స్కీమ్‌లను అమలు చేశామని తెలిపారు.

జనవరి 6 వరకు దరఖాస్తులు తీసుకుంటామని అర్హత ఉన్న ప్రతి లబ్దిదారులకు 6 గ్యారెంటీ స్కీమ్‌లను అందిస్తామని తెలిపారు. దరఖాస్తులు తీసుకోవడంలో అధికారులు ఫ్రెండ్లీ విధానంగా ఉండాలని సూచించారు. యువత దరఖాస్తులు పూరించడానికి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, కమీషనర్ రాందుర్గా రెడ్డి, వైస్ చైర్మన్ కూరెళ్ళ లింగస్వామి, కౌన్సిలర్లు, జమాడ్ల జయమ్మ, శ్రీనివాస్‌రెడ్డి, జిట్టా పద్మ బొందయ్య, సిలివేరు మౌనిక శేఖర్, జడల పూలమ్మ చిన్న మల్లయ్య, రెముడాల లింగస్వామి, తదితరులు ఉన్నారు.



# అభయ హస్తం గ్యారెంటీలను సద్వినియోగం చేసుకోవాలి

**మండల స్పెషల్ అధికారి ప్రతాప్‌నాయక్**



**నిడమనూరు, డిసెంబరు 28, ప్రభాతవార్త:** అభయహస్తం గ్యారెంటీలను సద్వినియోగం చేసుకోవాలని మండల స్పెషల్ అధికారి ప్రతాప్‌నాయక్ అన్నారు. గురువారం బంటువారిగూడెం, బొక్కమంతలపాడు, ఇండ్లకోటయ్యగూడెం, బంకాపురం గ్రామాల్లో ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద కూలీలు, నిరుద్యోగ యువకులు, మహిళలు, వృద్దులు, ప్రతి కుటుంబం ప్రజాపాలన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజాపాలన జరుగుతున్నటువంటి గ్రామాల్లో ఎలాంటి గొడవలకు తావులేకుండా పోలీస్ బందోబస్తు కూడా ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ కృష్ణయ్య, డీటీ రశీద్, ఎంపీవో రామలింగయ్య, వంశీ, సందీప్, అంకతి వెంకటరమణ, దరఖాస్తు దారులు తదితరులు ఉన్నారు.

# తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ పాలన ప్రారంభం అయ్యింది

**ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి**

**వలిగొండ, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో పేదల అభివృద్ధి పాలన ఇందిరమ్మ పాలన ప్రారంభం అయ్యిందని భువనగిరి శాసనసభ్యుడు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభం అయ్యే ప్రజాపాలన కార్యక్రమం గురువారం మండలంలోని నాతాళ్ళగూడెం గ్రామంలో నిర్వహింప కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రజల నుండి ధరఖాస్తులను స్వీకరించి అధికారులకు అందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ .. కాంగ్రెస్ ప్రభుత్వ ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారెంటీలను ప్రభుత్వం ఏర్పడిన ఒక్క నెల రోజులలోపే 5 గ్యారెంటీలకు శ్రీకారం చుట్టి ప్రారంభించడం జరిగిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షపాతి అని, నిరంతరం ప్రజల సంక్షేమం కోసం పాటుపడుతుందని అన్నారు. అభయహస్తం ప్రజాపాలనలో ఇంటి వద్దకే అధికారులు వచ్చి వివరాలు సేకరించి పథకాలు అందేలా చూస్తారని అన్నారు. మహాలక్ష్మి పథకంలో ఉచిత బస్సు ప్రయాణం, ప్రతి నెల రూ.2500ల ఆర్థిక సహాయం, రూ.500లకే గ్యాస్ సిలిండర్, రైతు భరోసా పథకం రైతులకు ప్రతి ఏటా ఎకరాకు రూ.15వేలతో ఇందిరమ్మ ఇండ్లు నిరుపేదలకు రూ.5లక్షలు వరకు ఉచిత కరెంటు పథకాలకు శ్రీకారం చుట్టి ప్రారంభించడం జరుగుతుందని, ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని పొందేలా చూస్తానిన అన్నారు. తొందరపడకుండా ఉండి అధికారులకు సహకరించాలని అన్నారు. అనంతరం మండలంలో సంగెం గ్రామంలో ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్‌లు ఉలిపె మల్లేశం, కీసరి రాంరెడ్డి, అడిషనల్ కలెక్టర్ భాస్కర్‌రావు, భువనగిరి నియోజకవర్గ ప్రోగ్రాం ఇంచార్జ్ డీఆర్‌డీవో నాగిరెడ్డి, మండల ఇంచార్జ్ శేఖర్‌రెడ్డి, ఎమ్మార్వో శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీవో లెంకల గీతారెడ్డి, ఎంపీవో కేదారేశ్వర్, ఎంపీపీ నూతి రమేష్‌రాజ్, జడ్పీటీసీ వాకిటి పద్మ అనంతరెడ్డి, మండల, పట్టణ పార్టీ అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి, కంకల కిష్టయ్య తుమ్మల యుగేందర్‌రెడ్డి, గరిసె రవి, పబ్బు ఉపేందర్‌బోస్, వెలుసం బాలరాజు, మెడె ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.





# అభయ హస్తం గ్యారెంటీలకు దరఖాస్తుల స్వీకరణ

**అడ్డగూడూరు ప్రభాతవార్త:** ప్రభుత్వం నుంచి సంక్షేమ పథకాలు పొందడానికి ప్రజలంతా ప్రజా పరిపాలన కింద దరఖాస్తు చేసుకోవాలని మండల ప్రత్యేక అధికారి కృష్ణ అన్నారు. గురువారం మండలంలోని కొండంపేట, గోవిందపురం, మనాయికుంట గ్రామాల్లో ప్రజల నుండి అభయ హస్తం గ్యారెంటీలకు 481 దరఖాస్తులు స్వీకరించారు. తెల్ల రేషన్ కార్డు ఉంటే సరిపోతుందని చెప్పారు. రేషన్ కార్డు లేని వారు సైతం దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. తెల్ల రేషన్ కార్డులో జారీ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజాపాలన దరఖాస్తుల కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు అవసరం లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అంజయ్య, జడ్పీటీసీ జ్యోతి అయోధ్య, సింగిల్ విండో చైర్మన్ పొన్నాల వెంకటేశ్వర్లు, సర్పంచులు, కుమార స్వామి, సుభద్ర, శ్రీకల, ఎంపిడిఓ చంద్రమౌళి, ఎమ్మార్వో శేషగిరిరావు, డిప్యూటీ ఎమ్మార్వో సత్యనారాయణ, దుండిగ జోసెఫ్ అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగ సమస్యలపై ఎమ్మెల్యేకి వినతి

**అడ్డగూడూరు ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే మందుల సామ్యేలుకు గురువారం ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బుర్ర అనిల్ కుమార్ ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్



మాట్లాడుతూ.. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న రూ.7800 కోట్ల స్కాలర్‌షిప్, మిస్ చార్జీలను విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు పెరక రాకేష్, వడిగాళ్ల నవీన్ కుమార్, మంద సుజిత్, మేకల ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.